
www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
08 జూలై 2023
సంపుటి:1 సంచిక:258

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## ఐప్యాక్ టీమ్‌తో జగన్ సమావేశం




- తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

**ఆంధ్రప్రదేశ్ - విశాలభారతి:** వైసీపీకి రాజకీయ సలహాలు అందిస్తోన్న ఐప్యాక్ టీమ్‌తో సీఎం జగన్ మోహన్ శుక్రవారం సమావేశమయ్యారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన భేటీలో వైసీపీ ముఖ్యనేతలు, ఐప్యాక్ టీమ్ ఇన్‌ఛార్జి రిషిరాజ్, సహ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, తాజా పరిణామాలపై చర్చించారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ తాజా పరిస్థితిపై సీఎం

..మిగతా |2| లో

## మోడీ పర్యటనలో కేసీఆర్ పాల్గొనాలి



- ప్రతిసారి మొహం చాటేస్తున్నారు
- ఇతర రాష్ట్రాల మాదిరి తెలంగాణలో ప్రొటోకాల్ పాలించట్లేదు
- కేసీఆర్‌పై ఎంపీ లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్ - విశాలభారతి:** ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడల్లా సీఎం కేసీఆర్ మొహం చాటేస్తున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ విమర్శించారు. బెంగాల్, తమిళనాడు, ఏపీలో ప్రధాని వస్తే ప్రొటోకాల్ పాటిస్తారని.. తెలంగాణలో మాత్రం అలా ఉండదని ఆయన ఆరోపించారు. చివరికు కేరళ లాంటి కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రంలోనూ ప్రొటోకాల్ పాటిస్తూ అభివృద్ధిలో పాలు పంచుకుంటే.. కేసీఆర్ అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్పై తనదైన శైలిలో విమర్శలు చేశారు. సమతామూర్తి విగ్రహం, ఇక్రిశాట్, సికింద్రాబాద్ రైల్వే అభివృద్ధి పనులు, ఐఎస్బీ స్నాతకోత్సవం, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునఃప్రారంభం, నీతి అయోగ్ సమావేశానికి కూడా సీఎం కేసీఆర్ హాజరు కాలేదని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు ఎన్ని ఉన్నా.. ప్రజల అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. శనివారం

..మిగతా |2| లో

## సిసోడియాకు ఈడీ షాక్..



### రూ.52 కోట్ల ఆస్తులు అటాచ్!

**న్యూ ఢిల్లీ - విశాలభారతి:** ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం. మనీ లాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఆయన భార్య సీమ సిసోదియాతో పాటు ఇతర నిందితులకు చెందిన రూ.52 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ శుక్రవారం వివరాలు వెల్లడించింది. ఈడీ అటాచ్ చేసిన మొత్తంలో రూ.11.49 కోట్ల మనీశ్ సిసోడియాకు చెందిన బ్యాంకు బ్యాలెన్సులు, బ్రిండ్కో సేల్స్ ప్రైవేట్ లిమిటెట్కు చెందిన రూ. 16.45 కోట్లతో పాటు ఇతరత్రా కలిపి రూ.44.29 కోట్ల చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తులు, చరాస్తులు కలిపి అటాచ్ చేసిన మొత్తం విలువ రూ. 52.24 కోట్లకు చేరిందని ఈడీ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో పాటు మనీలాండరింగ్ చట్టం కింద మరో రూ. 7.29 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్ చేయడానికి ఈడీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో మనీశ్ సిసోడియా, ఆయన భార్య సీమ సిసోడియాకు చెందిన రెండు స్థిరాస్తులు, మరో నిందితుడు రాజేశ్ జోషికి చెందిన ల్యాండ్/ఫ్లాట్, గౌతమ్ మల్హోత్రాకు చెందిన ల్యాండ్/ ఫ్లాట్ ఉన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలతో దర్యాప్తు చేపట్టిన ఈడీ.. మార్చిలో మనీశ్ సిసోడియాను అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన జుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## తెలంగాణ పుట్టుకను మోడీ అవమానించారు



ప్రధాని పర్యటను బహిష్కరిస్తున్నాం
మంత్రి కేటీఆర్

2 లో

## పది, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ - విశాలభారతి :** పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 80.59 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సప్లిమెంటరీ పరీక్షలకు 66 వేల 732 మంది హాజరు కాగా.. వారిలో 53 వేల 777 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో 30,528 మంది అబ్బాయిలు ఉండగా.. 23,249 మంది అమ్మాయిలున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను

..మిగతా |2| లో






### తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా
## ప్రకాశ్ జవదేకర్

- త్వరలో ఎలక్షన్స్ నేపథ్యంలో కీలక నిర్ణయం

**నేషనల్ బ్యూరోవిశాల భారతి:** బీజేపీ దూకుడు పెంచింది. త్వరలో ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు ఇన్ చార్జులను నియమించిన బీజేపీ తాజాగా ఇందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ప్రకాష్ జవదేకర్ ను నియమించారు. ఈయన గతం లో కేంద్ర మంత్రిగా పనిచేశారు. మహారాష్ట్ర లోని పుణే లో జన్మించిన ఆయన సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్నారు. ప్రస్తుతం బీజేపీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. అందరినీ కలుపుకొని పోయే నాయకుడిగా పేరున్న జవదేకర్ కు.. తెలంగాణ బాధ్యతలు అప్పగించడం విశేషం. మరి ఆయన ఏమేర కు ఇక్కడి పరిస్థితుల ను చక్కదిద్దుతారో చూడాలి.రాజస్థాన్ ఎన్నికల ఇన్చార్జి బాధ్యతల ను ప్రహ్లాద్ జోషికి బీజేపీ అధిష్టానం అప్పగించింది. ప్రస్తుతం ఈయన కేంద్ర బొగ్గు గనులు ఇంకా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రహ్లాద్ జోషి 2004 నుంచి కర్ణాటక లోని

..మిగతా |2| లో

## ఫలక్ నమా ఎక్స్ ప్రెస్ బోగీలో మంటలు

ప్రయాణికుడు చైన్ లాగడంతో తప్పిన పెను ప్రమాదం

పూర్తిగా కాలిపోయిన 5 బోగీలు

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్

**యాధాద్రి భువనగిరి-విశాలభారతి:** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్ నామా ఎక్స్ ప్రెస్ లో ప్రమాదవశాత్తు బోగీలో మంటలు చెల్లరేగాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మాయిపల్లి పగిడిపల్లి మధ్యకు చేరుకోగానే ఒక్కసారిగా రెండు బోగీల్లో మంటలు చెలరేగి దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు రైలును అక్కడే నిలిపివేసి రెండు బోగీల్లోని ప్రయాణికులను దించేశారు. బోగీల్లో ఉన్న ప్రయాణికులు చైన్ లాగడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఐదు బోగీలు పూర్తిగా కాలిపోగా ఒక భోగి పాక్షికంగా కాలిపోయింది. సంఘటన జరిగిన ప్రదేశాన్ని రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపీఎస్ సందర్శించారు. రైల్వే శాఖ అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి ఐపిఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్ మరియు ఇతర అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.





## రాహుల్ కు మళ్లీ నిరాశే

### గుజరాత్ హైకోర్టులోనూ దక్కని ఊరట

### గతంలో రెండేండ్ల శిక్ష విధించిన కోర్టు

**నేషనల్ బ్యూరో- విశాలభారతి:** పరువు నష్టం కేసులో జైలు శిక్ష ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీకి గుజరాత్ హైకోర్టులో ఊరట లభించలేదు. సూరత్ ట్రయల్ కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో స్టే ఇవ్వడానికి తగిన కారణాలు కనిపించలేదని హై కోర్టు పేర్కొంది. ఈ తీర్పుతో కాంగ్రెస్ కి పెద్ద షాక్ తగిలినట్టయింది. 2019 లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నాటకలోని కోలార్ లో జరిగిన ర్యాలీలో మోదీ అనే ఇంటిపేరుపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఆ వ్యాఖ్యలపై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. సూరత్ కోర్ట్ లో పరువునష్టం కేసు వేశారు. ఆ కేసు విచారణ చాన్నాళ్లపాటు కొనసాగింది. చివరకు ఈ ఏడాది మార్చి 23న రాహుల్ ని దోషిగా తేలుస్తూ రెండేళ్ల జైలుశిక్ష విధించింది కోర్టు. జైలుశిక్ష ఖరారు కాగానే రాహుల్ ఎంపీ పదవికి కి అనర్హుడయ్యారు. వెంటనే ఆయనకిచ్చిన క్వార్టర్స్

..మిగతా |2| లో

### సాయిచంద్ భార్య రజినికి
## వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు

**హైదరాబాద్ - విశాలభారతి :** ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ ఇటీవల గుండెపోటుతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. తెలంగాణ ఉద్యమ సమయం నుండి పార్టీలో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్నలను పొందిన సాయిచంద్ హఠాన్మరణం యావత్ తెలంగాణను కన్నీరు పెట్టించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాయిచంద్ భార్య రజినీ సాయించంద్ కు కీలక పదవిని ఇస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. శుక్రవారం యువ నాయకులు కుసుమ జగదీష్, వేద సాయి చంద్ మృతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం తెలిపారు. ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువ నాయకులు అకాల మరణం చెందడం కేసీఆర్‌ను ఎంతగానో కలిచివేసిందని..వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకొని కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. సాయిచంద్ భార్య రజనీకి తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా సాయిచంద్ భార్య రజనీని.. ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అలాగే ఆయన కుటుంబానికి రూ.1.50 కోట్ల రూపాయలను అందచేయాలని నిర్ణయం తీసుకున్నామని

..మిగతా |2| లో



# మోడీ పర్యటనలో కేసీఆర్ పాల్గొనాలి

మొదటిపేజీ తరువాయి
ప్రధాని మోదీ వరంగల్ పర్యటనలో కేసీఆర్ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ వరంగల్ పర్యటన వివరాలను వివరించారు. పర్యటనలో భాగంగా రూ.6 వేల 100 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కాజీగూడ రైల్వే వాగన్ ప్రాజెక్టు, జాతీయ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుడతారని పేర్కొన్నారు. అలాగే కార్యక్రమం అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఆ సభకు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఓబీసీ సమాజాన్ని దూషిస్తే చట్టం ఎవరికీ అతీతం కాదని గుజరాత్ హైకోర్టు తీర్పు వల్ల స్పష్టం అయ్యిందని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఆ తీర్పు రాహుల్ గాంధీకి చెంపపెట్టు లాంటి తీర్పు అన్నారు. ఒక సామాజిక వర్గాన్ని దూషించడం నేరమని లక్ష్మణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఐప్యాక్ టీమ్‌తో జగన్ సమావేశం

మొదటిపేజీ తరువాయి
విశ్లేషించారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతోన్న తీరుపై సీఎం సమీక్షించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల భాగస్వామ్యం, పనితీరుపై చర్చించారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఐప్యాక్ టీం ఇచ్చిన నివేదికలపై సీఎం చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో గ్రాఫ్ తగ్గిన ఎమ్మెల్యేలపై సీఎం చర్చించారు. పలు నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేధాలు నెలకొన్న పరిస్థితుల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జిల మార్పు, నియామకాలపై సమాలోచనలు జరిపినట్టు తెలిసింది

# పది, ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి
గత నెల 14వ తేదీ నుంచి 22 వరకు జరగగా.. 24వ తేదీ నుంచి 26 వరకు మూల్యాంకనం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, మూల్యాంకన కేంద్రాల నుంచి సమాచారం రావల్సి ఉన్నందున.. కొందరు విద్యార్థుల ఫలితాలు విత్‌హెల్డ్‌లో ఉన్నాయని.. వాటిని త్వరలో వెల్లడిస్తామని ప్రభుత్వ పరీక్షల కార్యాలయం సంచాలకుడు డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. రీకౌంటింగ్ కోసం ఈనెల 18 వరకు.. ఈ వెరిఫికేషన్ కోసం ఈనెల 10 నుంచి 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. రీవెరిఫికేషన్ దరఖాస్తులను డీఈవో కార్యాలయాల్లో సమర్పించాలని.. రీకౌంటింగ్ కోసం ఎస్ఎస్‌సీ బోర్డుకు పంపించాలన్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 63 శాతం, రెండో సంవత్సరంలో 46 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీంతో ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం ప్రథమ సంవత్సరంలో 73శాతానికి.. ద్వితీయ సంవత్సరంలో 78శాతానికి పెరిగింది. సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు ఒక లక్షా 57,741 మంది.. ఒకేషనల్‌లో 10,319 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 59,669 మంది జనరల్ విద్యార్థులు... 6,579 మంది ఒకేషనల్ విద్యార్థులు పాసయ్యారు. ఆన్‌లైన్ మార్కుల మెమోలు రేపటి నుంచి వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటాయని ఇంటర్ బోర్డు తెలిపింది. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం రేపటి నుంచి ఈనెల 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని బోర్డు పేర్కొంది.

# రాహుల్ కు మళ్లీ నిరాశే

మొదటిపేజీ తరువాయి
ని కూడా వెనక్కి తీసేసుకుంది కేంద్రం. ఆ తర్వాత రాహుల్, సూరత్ కోర్టు తీర్పుని గుజరాత్ హైకోర్టులో సవాల్ చేశారు. గుజరాత్ హైకోర్టు మే 2న విచారణ పూర్తి చేసి తీర్పుని రిజర్వ్ చేసింది. ఈరోజు తీర్పు వెలువరించింది. ట్రయల్ కోర్ట్ తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.

**రాహుల్ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?**

గుజరాత్ హైకోర్ట్ తీర్పుపై ఇంకా కాంగ్రెస్ వర్గాలు స్పందించలేదు. వైరి వర్గాలు మాత్రం రాహుల్ కి పెద్ద షాక్ అంటూ సోషల్ మీడియాలో హడావిడి మొదలు పెట్టాయి. అయితే ఈ తీర్పుని కాంగ్రెస్ సుప్రీంకోర్టులో సవాలు చేస్తుందా లేదా అనేది తేలాల్సి ఉంది. స్టేకు నిరాకరిస్తూ గుజరాత్ హైకోర్టు తీర్పునివ్వడంతో రాహుల్ కి ప్రత్యామ్నాయం ఏంటనేదానిపై చర్చ మొదలైంది. సర్వోన్నత న్యాయస్థానంలో ట్రయల్ కోర్ట్ తీర్పుని సవాల్ చేసేందుకు రాహుల్ కి అవకాశముందా లేదా అనేదానిపై న్యాయనిపుణులతో కాంగ్రెస్ వర్గాలు చర్చిస్తున్నాయి

**సాయిచంద్ భార్య రజినికి**

# వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి
వెల్లడించారు. వారి యోగక్షేమల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర 150 మందికి పైగా ప్రజాప్రతినిధులు ఒక నెల జీతం సుమారు మూడు కోట్లకు పైగా ఆ రెండు కుటుంబాలకు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది కలిగినా పార్టీ నాయకత్వం అండగా ఉంటుంది పార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగాల వలన పార్టీ నిర్మాణమైందని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా, ఈ ఆదివారం సాయిచంద్ దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయించింది.

# టీడీపీకి నో ఇన్విటేషన్

- ఎన్డీఏ భేటీకి అందని ఆహ్వానం
- జనసేనకు డౌటే?

**నేషనల్ బ్యూరోవిశాలభారతి:** దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతృత్వంలో విపక్షాలన్నీ ఏకమవుతుండే సరికి బీజేపీలో గుబులు పుట్టింది. ఎన్డీఏ కూటమిని పటిష్టపరిచే క్రమంలో ఈనెల 18న ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల మీటింగ్ పెట్టింది బీజేపీ. ఆ మీటింగ్ కి ఎన్డీఏ పాతమిత్రులంతా హాజరవుతారని అంటున్నారు. టీడీపీకి కూడా ఆహ్వానం వెళ్లిందనేది తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్. అయితే ఉన్నట్టుండి టీడీపీ గాలి తీసేశారు బీజేపీ ఏపీ ప్రధాన కార్యదర్శి మాధవ్. అసలు టీడీపీకి ఆహ్వానమే లేదని తేల్చేశారాయన.

**జనసేనకు ఆహ్వానం..**

సోషల్ మీడియా యూనివర్శిటీల్లో చాలా వార్తలు వస్తుంటాయని, వాటన్నిటికీ సమాధానం చెప్పలేమని అన్నారు మాధవ్. ఎన్డీఏ కూటమిలో టీడీపీ లేదని, ఆ పార్టీని ఎందుకు ఆహ్వానిస్తామని ప్రశ్నించారు. తమతో కలసి పనిచేస్తున్న జనసేనకు ఆహ్వానం వెళ్లి ఉంటుందన్నారు. జనసేన తమకు మిత్రపక్షం అని స్పష్టం చేశారు. టీడీపీకి ఆహ్వానం లేదు అని కరాఖండిగా చెబుతున్న మాధవ్, జనసేనకు ఆహ్వానం ఉందో లేదో తేల్చి చెప్పలేకపోతున్నారు. అటు జనసేన నుంచి కూడా దీనిపై క్లారిటీ లేదు. మొత్తమ్మీద ఏపీ బీజేపీకి టీడీపీతో కలవడం ఏమాత్రం ఇష్టం లేదని తేలిపోయింది. గతంలో వీర్రాజు కూడా ఇదే విషయంలో క్లారిటీ ఇచ్చారు, ఇప్పుడు మరోసారి మాధవ్ టీడీపీని తీసిపారేసినట్టు మాట్లాడారు.

**హైకమాండ్ నిర్ణయిస్తే..**

**ప్రస్తుతం తమ పొత్తు జనసేనతోనే అంటున్నారు మాధవ్. టీడీపీని ఎన్డీఏ కూటమిలో చేర్చుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయిస్తే.. అప్పుడు రాష్ట్ర పార్టీ తరపున తమ అభిప్రాయాన్ని వారికి తెలియజేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో జనసేనతో కలిసి ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తున్నామని స్పష్టం చేశారు.**

# జగన్ గజదొంగ



- మేం పవర్‌లోకి వస్తే రైతులను ఆదుకుంటాం
- మాఫియాగా వైసీపీ ఎమ్మెల్యేలు
- గురుకుల పాఠశాలలు బలోపేతం చేస్తాం
- వైసీపీ పాలనలో యానాది కార్పొరేషన్ నిర్వీర్యం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**ఆంధ్రప్రదేశ్ - విశాలభారతి:**
టీడీపీ యువనేత నారా లోకేష్ నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రాజుపాలెంలో యానాదులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ యానాది సోదరుల అభివృద్ధికి టీడీపీ కృషి చేసిందని, వైసీపీ పాలనలో యానాది కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే తిరిగి యానాది కార్పొరేషన్‌ను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఎస్టీ గురుకుల పాఠశాలలు తిరిగి బలోపేతం చేస్తామన్నారు. అలాగే పెళ్లి కానుక పథకాన్ని తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 50 సంవత్సరాలు దాటిన యానాది సామాజిక వర్గానికి పెన్షన్ ఇచ్చామని లోకేష్ చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్టీకి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పి సీఎం జగన్ మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఐటీడీఏకు ఐఏఎస్ ఆఫీసర్‌ను నియమిస్తామని, యానాదులకు పక్క ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. పేదలు శాశ్వతంగా పేదరికంలోనే ఉండాలన్నది వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ విమర్శించారు.

**యువనేతను కలిసిన ధాన్యం రైతులు :**
కోవూరు నియోజకవర్గం నార్త్ రాజుపాలెంలో ధాన్యం రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాది డెల్టా ప్రాంతమైన వరిపంట ఎక్కువగా పండిస్తున్నాము. గత నాలుగేళ్లుగా ధాన్యం దిగుబడులు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరాకు రూ.30వేల నుంచి 40వేల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుత మార్కెట్ ప్రకారం ధాన్యానికి గిట్టుబాటు ధర రావడం లేదు. ఆర్ బికెల్లో అధికారపార్టీ వారికి చెందిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. నెమ్ముపేరుతో పుట్టికి 7వేల రూపాయల తక్కువకు ధాన్యం కొంటున్నారు. ధాన్యం డబ్బు కూడా ఆరునెలల వరకు చెల్లించడం లేదు. 2సంవత్సరాల క్రితం ధాన్యం ట్రాన్స్ పోర్టు డబ్బులు ఇప్పటికీ అందించలేదు. రాజకీయ నాయకులు దళారుల అవతారమెత్తి మమ్మల్ని మోసగిస్తున్నారు. ఈ నష్టాలను భరించలేక మేము రెండేళ్లు క్రాప్ హాలిడే ప్రకటించాము. మీ ప్రభుత్వం వచ్చాక మాకు న్యాయం చేయాలని కోరారు. నారా లోకేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో వైసిపి నేతలు మాఫియాగా మారి ఒక్క నెల్లూరు జిల్లాలోనే వెయ్యికోట్లు దోచుకున్నారు.కోవూరులో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి రైతులను ముంచేసి 50కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడ్డారు. గజదొంగ జగన్ రెడ్డి పాలనలో వైసిపి ఎమ్మెల్యే మాఫియాగా తయారయ్యారు. టిడిపి అధికారం ఉన్నపుడు 21రోజుల్లో రైతుల ధాన్యానికి డబ్బు చెల్లించాం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తాం. రైతులను మోసగించే ధాన్యం మాఫియాలపై ఉక్కుపాదం మోపుతాం. రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితులు రానీయం, అన్నదాతలను అన్నివిధాలా ఆదుకుంటామన్నారు.

# తెలంగాణ పుట్టుకను మోడీ అవమానించారు

**హైదరాబాద్ - విశాలభారతి :**
తెలంగాణ పుట్టుకనే అవమానించిన దుర్మార్గపు ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ పర్యనను తాము బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. తల్లిని చంపి బిడ్డను వేరి చేసినట్లు.. తెలంగాణను ఏపీ నుంచి వేరు చేశారని నాడు ప్రధాని చేసిన కామెంట్లను గుర్తు చేశారు. ఏ మొహం పెట్టుకొని ప్రధాని తెలంగాణకు వస్తున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంత్రులు జగదీష్ రెడ్డి, సత్యవతి రాథోడ్ లతో కలిసి మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈక్రమంలోనే ఆయన ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. విభజన హామీల్లో ప్రధాని మోదీ ఒక్కటి కూడా నెరవేర్చలని చెప్పుకొచ్చారు. గుజరాత్ కు రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారని.. తెలంగాణకు కేవలం 521 కోట్ల నిధులు ఇవ్వడం ఏంటని అడిగారు. తెలంగాణ పట్ల ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారని.. కానీ ఈ రాష్ట్ర ప్రజలు అంత అమాయకులు కాదని చెప్పారు. రేపటి(శనివారం) ప్రధాని పర్యటనను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ప్యాక్టరీ హామీ ఏమైందని ప్రధాని మోదీని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.. బీజేపీని, ప్రధాని మోదీని ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. గాంధీ భవన్ లో గాడ్సే దూరాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆర్ఎస్ఎస్ వ్యక్తి అంటూ ఆరోపించారు. భూదందాలు చేసే వ్యక్తులే ధరణిని వద్దంటున్నారని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని చెప్పారు. ఆ పార్టీల మోసాలు అన్నీ తెలంగాణ ప్రజలకు తెలుసని అన్నారు. సీఎం కేసీఆర్ పోరాట పటిమ గురించి అన్ని రాష్ట్రాల ప్రజలకు తెలుసున్నారు. అందుకే ఏ రాష్ట్రానికి వెళ్లినా బీఆర్ఎస్ కు, ముఖ్యమంత్రి కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పాలనులో



ఏదైనా జరిగిందంటే నిరుద్యోగం, అప్పులు మాత్రమేనని ఎద్దేవా చేశఆరు. రాహుల్ గాంధీ అడ్డగోలు ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పారు. ఏ అర్హతతో రాహుల్ గాంధీ తమపై ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలని అన్నారు.

# మా కూలి డబ్బులు మాకు ఇప్పించండి

- మేం మా ఊరు వెళ్ళిపోతాం అంటున్న గొత్తి కోయిలు.
- రమేష్ మేస్త్రి పని చేయించుకుని డబ్బులు ఇవ్వనంటున్నాడు.



**భద్రాచలంవిశాల భారతి:** చతిస్ ఘడ్ఒరిస్సా వివిధ ప్రాంతాల నుండి గొత్తి కోయలను కొంతమంది మధ్య దళారులు తీసుకువచ్చి కమిషన్లు తీసుకొని పనులకు పంపుతున్నారు. కూలి డబ్బులు ఇవ్వకుండా అమాయక గొత్తి కోయలను పని చేయించుకుంటున్న మేస్త్రిలు తప్పుడు లెక్కలు కట్టి కూలి ఇవ్వకుండా అమాయక గిరిజనుల శ్రమ దోపిడీ చేస్తున్నారని భద్రాచలంలో మధ్య దళారుల ముఠాలు కమిషన్లు తీసుకొని అమాయక గొత్తి కోయలను మోసం చేస్తున్నారు అందులో భాగంగానే కొందరు గొత్తి కోయలు రమేష్ మేస్త్రి దగ్గర నెలరోజులు పనిచేశామని డబ్బులు అడిగేందుకు పోతే రేపి స్తా మా పిస్తా అని జరుపులు పెట్టుకుంటూ 50,000 ఇస్తానని అవి కూడా నాలుగు రోజులు ఆగినంక రండి అని నా దగ్గర డబ్బులు లేవు నాకు డబ్బులు వచ్చే కాడ ఇవ్వలేదని మీరు గట్టిగా మాట్లాడితే అవి కూడా ఇవ్వనని మమ్ములను బెదిరిస్తూ మోసానికి పాల్పడుతున్నాడని మాకు ఎట్లైనా డబ్బులు ఇప్పించండి అని మా కూల్చేసిన మస్తరు పుస్తకం లాగేసుకొని మమ్మల్ని గెంటేసాడని మాకు భోజనా నికి కూడా డబ్బులు లేవని మాకు వ్యవసాయం ఉంది వ్యవసాయం చేసుకోవాలి మేము వెళ్ళిపోతాం అని చెప్పిన కూడా మాకు డబ్బులు ఇవ్వకుండాఅర్ధ రాత్రి బయటికి పంపారని ఇప్పుడు మేము దిక్కు లేకుండా తెలవకుండా ఉన్నామని గొత్తి కాయలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు పని చేయించుకునేటప్పుడు మా తోటి ఎక్కువ పని చేయించుకుంటున్నారని డబ్బులు కాడికి వచ్చేసరికి ముఖం చాటేస్తున్నారని మాకు వాళ్ల తెలుసు వీలు తెలుసు మీరు ఎవరితో చెప్పుకుంటారు చెప్పుకోపోండి అని మమ్ములను బెదిరిస్తూ మాకు డబ్బులు ఇవ్వట్లేదని వారు తెలిపారు మా తల్లిదండ్రులను వదిలిపెట్టి ఇంత దూరం వచ్చామని ఈ కూలి డబ్బులతో అక్కడి వ్యవసాయం చేసుకుంటామని కానీ ఇక్కడ రమేష్ మేస్త్రి మమ్మల్ని మోసం చేస్తూ మాకు డబ్బులు ఇవ్వకుండా మా మాస్టర్ పుస్తకాన్ని కూడా లాగేసుకుని మమ్ములను నడిరోడ్డున పడేసారని మాకు న్యాయం చేసి మాకు డబ్బులు ఇప్పించాలని విశాల భారతీ రిపోర్టర్ తో వాళ్ల గోడును వ్యక్తపరిచారు. రమేష్ మేస్త్రీ ఫోన్ నెంబర్ తీసుకొని పని చేయించుకున్న గొత్తి కోయిలకు కూలి డబ్బులు ఇయ్యకుండా అమాయక గొత్తి కోయలను రోడ్డుమీద గెంటివేశారని కూలి డబ్బులు ఎందుకు ఇవ్వనన్నారు అని వివరణ అడగగా మూడు రోజుల్లో వారి డబ్బులు వారికి ఇస్తానని రమేష్ మేస్త్రి విశాలభారతి రిపోర్టర్ కి వివరణ ఇవ్వటం జరిగింది .





# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో స్నాతకోత్సవం

**హైదరాబాద్-విశాల భారతి:**
కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యా సంవత్సరానికి సంబంధించిన స్నాతకోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరిమండలం, రాచకొండ ఐపీఎస ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జానకి ధరావత్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించి మాట్లాడారు.పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సుశీల్ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి విద్యార్థిలో ధృడసంకల్పం, ఆత్మ విశ్వాసం,సమిష్టి కృషి, పట్టుదల, సుస్థిరత్వం వంటి నాయకత్వ లక్షణాలు ఉండాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి డైరెక్టర్ సుశీల్ నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను అభినందిస్తూ భవిష్యత్తులో ఆదర్శనీయంగా ఆదర్శ నాయకులుగా నిలవాలని ఆకాశించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ఉద్దేశంతో మొక్కలు నాటారు. పల్లవి పాఠశాల కౌన్సిల్ తో పాటు 6 నుండి 10వ తరగతి విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో ఎంతో అలరించారు.

**తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా**

# ప్రకాశ్ జవదేకర్

మొదటిపేజీ తరువాయి
ధార్వాడ్ నుంచి లోక్సభ ఎంపీ గా ఉన్నాడు. ఆయన ఇప్పటి వరకు 4 సార్లు ఎంపీ గా ఎన్నికయ్యారు. రాజకీయాల్లో మంచి చతురత ఉన్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. ప్రస్తుతం రాజస్థాన్ లో కాంగ్రెస్ సర్కారు ఉంది. ఇక్కడ ఎలాగైనాపాగా వేయాల ని బీజేపీ భావిస్తోంది. ఛత్తీస్గఢ్ ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలను ఓం ప్రకాష్ మాథుర్ కు అప్పగించింది. మధ్యప్రదేశ్ ఎన్నికల ఇన్చార్జిగా భూపేంద్ర యాదవ్ ను బీజేపీ అధిష్టానం నియమించింది. తెలంగాణ లో ప్రకాష్ జవదేకర్ కు కోఇన్చార్జిగా సునీల్ బన్సాల్ వ్యవహరిస్తారు.



**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో**

# మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి

- పిడిఎస్ యు నల్గొండ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్.

**దేవరకొండ విశాలభారతి:**నాంపల్లి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాలను పిడిఎస్ యు ఆధ్వర్యంలో సందర్శించి,విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె సురేష్ మాట్లాడుతూ కోట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాలకు సంబంధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని 2015లో తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇంతవరకు మధ్యాహ్నం భోజనం అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గందం మల్లేష్,పోలే రమేష్,భుతం రాకేష్,భవ్య శ్రీ,పల్లవి,శిరిష,రమ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్

**నల్గొండ విశాలభారతి:**కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన సొంత ఆర్ కే ఎస్ ఫౌండేషన్ ద్వారా 1,00,116/ ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్.ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎంపీటీసీ యెరెడ్ల సరస్వతి సుధాకర్ రెడ్డి గారు కనగల్ మండల యాదవ సంఘము అధ్యక్షులు జెట్టి శ్యామ్ సుందర్ యాదవ్ గారు తలారి మల్లేష్ తలారి ఈశ్వరయ్య తలారి నాగార్జున ఏపూరి యాదయ్య తలారి మల్లయ్య తలారి పెద్ద రాములు తలారి లింగయ్య తలారి వెంకటేశం కత్తుల యాదగిరి తలారి సాగర్ తలార్ లచ్చయ్య లింగయ్య తలారి యాదయ్య తలారి చంద్రయ్య గారు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**అడ్డగూడూరు విశాలభారతి :**అడ్డగూడూరు చౌల్లా రామరం గ్రామంలో ₹14 లక్షల వ్యయంతో సిసి రోడ్లను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రారంభించారు. అనంతరం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ₹15 లక్షలతో పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ₹8 లక్షల వ్యయంతో శ్రీ సీతారామచంద్ర ఆలయానికి ప్రహరి గోడ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి కార్యక్రమంలో అడ్డగూడూరు జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య అడ్డగూడూరు మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుగులోతు మమతకు అంతర్జాతీయ గుర్తింపు

- ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని
- మమత తీసిన ఫొటో ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ మ్యాగజైన్ వోగ్ ఇటాలియకు ఎంపిక.
- విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యవతి రాథోడ్.



**హైదరాబాద్‌విశాల భారతి :** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ కోర్సు చేస్తున్న గుగులోతు మమతను రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు అభినందించారు. మమత తీసిన గిరిజన మహిళ చిత్రం ప్రముఖ ఫ్యాషన్ మ్యాగజైన్ 'వోగ్ ఇటాలియా'లో ప్రచురితమవడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో తన ఛాంబర్ లో గుగులోతు మమతను మంత్రి సత్యవతి రాథోడ్ గారు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. మమత తోపాటు అధికారులను, కళాశాల ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ గారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన గిరిజన గురుకులంలోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని గుగులోతు మమతకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం అభినందనియం అన్నారు. విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా విశేష కృషి చేస్తోంది అన్నారు. రాష్ట్రంలోని గిరిజన పేదరికాన్ని శాశ్వతంగా తొలగించాలంటే నాణ్యమైన విద్య ఒక్కటే మార్గమని గౌరవ సీఎం కేసీఆర్ గారు భావించి అనేక గురుకులాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఔత్సాహిక విద్యార్థులు తమ నైపుణ్యాలలో రాణించడానికి వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఫొటోగ్రఫీలో వారి ప్రతిభను చాటుకోవడానికి వారికి సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలియజేసారు. విద్యార్థులను వారి నైతికత మరియు ప్రధాన విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేయడం ద్వారా వారి జీవితంలో నైతికంగా విజయం సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు వారి కెరీర్ గ్రాఫ్‌ను ముందుకు తీసుకెళ్లగలుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయనడానికి గిరిజన గురుకులాల్లో విద్యార్థులు సాధిస్తున్న ఉత్తీర్ణత శాతం అందుకు నిదర్శనం అన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ సోమనాథ్ శర్మ, ఓ ఎస్ డి అశ్విని, ఫొటోగ్రఫీ అధ్యాపకులు రఘు పాల్గొన్నారు



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

**నల్గొండ విశాలభారతి :** కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడే దళిత గిరిజన బహుజనుల జాతులు తమ పేరు చివరన కులం పేరు పెట్టుకోని ఆత్మ గౌరవాన్ని నిలుపుకునేలా చేసింది ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనని ఎంఎస్పి నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న మాదిగలు అన్నారు. ఆ సంఘం 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని స్థానిక గొల్లగూడలోని మరియు 14వ వార్డు మర్రిగూడలో ఆ సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీల రిజర్వేషన్ల ఏ బి సి డి వర్గీకరణ కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 29 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విస్తరింపజేసి వర్గీకరణతో పాటు అనేక సామాజిక ఉద్యమాన్ని నిర్మించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం మాదిగలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారే తప్ప మా చిరకాల కోరిక అయిన ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.బిజెపి పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కురుపాటి కమలమ్మ, పెరిక శ్రీనివాసులు, కొత్త వెంకన్న, కత్తుల మారయ్య, దుబ్బ సత్యనారాయణ, మాసారం వెంకన్న, బొజ్జ నాగరాజు, తోరకొప్పుల రాజు, బొజ్జ శంకరయ్య, బీపంగి యాదయ్య, బీపంగి చంటి, మల్లెపాక రాంబాబు, బొజ్జ నాగయ్య, బొజ్జ లింగస్వామి, కొప్పోలు వెంకన్న, బొజ్జ పాండు, బీపంగి అర్జున్, చిలుముల ప్రభాకర్, బాగిడి స్వప్న, మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

**భద్రాచలం విశాలభారతి:** ఈ నెల 12 నుంచి 16 వరకు విజయనగరం జిల్లా రాజాంలో జరగబోయే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు మాస్టర్స్ విభాగంలో, 74 కేజీల విభాగంలో,మహంతి వెంకటకృష్ణాజి (సుధా జ్యువెలర్స్ అధినేత), 83 కేజీల విభాగంలో, మహమ్మద్ అబ్బాస్, 94 కేజీల విభాగంలో, ఎస్.కె అబ్దుల్ ఫరూక్, 105 కేజీల విభాగంలో, గాలి రామ్మోహన్ రావు ఎంపికైనట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు గతంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటినట్లు జివి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, వి. మల్లేష్,, జిల్లా అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు, లాయర్ తిరుమలరావు, మరియు పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు అభినందించడం జరిగింది

# తెలంగాణ టీడీపీకి కంచుకోట

- మళ్ళీ అదే సత్తా చాటుతాం...
- వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పోరాడాలి...
- తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు...



**హైదరాబాద్‌విశాల భారతి:** తెలుగుదేశం పార్టీకి తెలంగాణ ప్రాంతం ఆది నుండి కంచుకోట అని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇన్నాళ్లుగా పార్టీ కేడర్లో నెలకొన్న స్తబ్దత తొలగిపోయి వారిలో రెట్టింపు ఉత్సాహం, కసి కనిపిస్తోందని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో రామగుండం జిల్లా బిజేపి నాయకులు ఈ. కనకయ్య, ఎఐటియుసి(సీపీఐ) కార్మిక సంఘం నాయకులు సళ్ళ రవీందర్, అంతర్గాం టిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు టి. తిరుపతి పెద్దపల్లి జిల్లా టీడీపి అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరారు. వీరికి జ్ఞానేశ్వర్ తేదేపా కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..తెలుగు ప్రజల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ బలీయమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అంటేనే తెలుగుదేశం పార్టీ గుర్తుకు వస్తాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను గతంలో అన్ని రంగాల్లో ప్రగతిపథంలో ముందుకు నడిపించిన పార్టీగా తెలుగుదేశంను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని టీడీపీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుపోయి వారి ఆశీర్వాదం పొందాలని నాయకులకు సూచించారు.
తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతున్నందున ఇతర పార్టీల నుంచి చేరికలు ఊపందుకుంటున్నాయన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి జరగాలని టీడీపీ రోజుకు రోజు బలపడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీకి సిద్దంగా ఉండి గెలుపు దిశగా నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య, అజ్మీరా రాజు నాయక్, పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షుడు సంజయ్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



# జస్ట్ 'ఒక్క రూపాయి'కే కార్పోరేట్ వైద్య సేవలు..

**హైదరాబాద్-విశాల భారతి :**
అందించుతున్న మురుగన్ హాస్పిటల్ మరికొన్ని సేవలు తీసువచ్చింది... పంజాగుట్ట మురుగన్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ, సి.జి.హెచ్.ఎస్, ఈ.ఎస్.ఐ.సి మరియు ఆయుష్మాన్ భారత్ సేవలు ప్రారంభం... పేద మరియు మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందించాలని లక్ష్యంతోగడిచిన రెండు వందల రోజుల్లో 5,000 మంది కి పైగా 1ఒక్క రూపాయి డాక్టర్ కన్సల్టెంట్స్ ఫీజు తో వైద్య సేవలు అందించడం జరిగింది. మరింతగా ఈ సేవలు విస్తృతంగా అందించడం కోసం పంజాగుట్ట మురుగన్ హాస్పిటల్ మరో అడుగు ముందుకు వేసింది... గురువారం నాడు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఖైరతాబాద్ ఎం.ఎల్.ఏ దానం నాగేదర్, నాంపల్లి ఎం.ఎల్.ఏ జఫర్ హుస్సేన్ మిర్జా, పొంగేలెట్టి సుధాకర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, సుద్దాల అశోక్ తేజ, కార్పొరేటర్ విజయ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, బోయినపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోశేగోని శ్రీనివాస్ గౌడ్, పీర్జదిగుడా జనరల్ సెక్రటరీ పాశం రాజుయాదవ్, లగ్గాని రమేష్, జునడి మరియు సినీ ప్రముఖులు హీరో సోహెల్, సినీనటి అనుపమ స్వాతి, మరియు కమిక సింగ్ వేళ్ళ చేతుల మీదుగా ఈ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మురుగన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరి బాలచందర్ (భాను) మాట్లాడుతూ హైదరాబాద్ లోనే హార్ట్ లాంటి ప్రదేశం పంజాగుట్ట ప్రతి ఒక్కరు కి అందుబాటులో ఉండే ప్రదేశం గ్రామాల్లో నుంచి వచ్చే వారికి కూడా ఈజీ గా ఉండే ఏరియా కాబట్టి ప్రజలందరూ ఈ సేవలను వినియోగుచుకోవలచింది తెలిపారు.అదేవిధంగా మురుగన్ హస్పిటల్స్ పంజాగుట్ట 5 కిలోమీటర్ల పరిధిలో 1 / రుపాయకే అంబులెన్స్ సేవలను అందిస్తుంది ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏలూరి కృష్ణ, మురుగన్ హాస్పిటల్ డైరెక్టర్స్ నాగేశ్వరరావు, బిక్షాపతి , పి.విజయ్ కుమార్ , రాంబాబు, రఘు, డాక్టర్ శ్రావణి, సోని, భవాని మరియు డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఒక రూపాయి సేవలు మరియు ఆరోగ్య శ్రీ, హెచ్సిఎస్ , ఆయుష్మాన్ భారత్, , ఐ& టిపిఏఎస్ సేవలను వినియోగుచుకోవాలి అని కోరారు.

# సింగరేణి మైనింగ్ ఫండ్ ను గజ్వేల్ కు తరలిస్తున్న కేసీఆర్..

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..



**మంచిర్యాలవిశాల భారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ తన స్వార్థం కోసం సింగరేణి మైనింగ్ ఫండ్ ను ఈ ప్రాంతంలో ఖర్చు చేయకుండా తన సొంత నియోజకవర్గం గజ్వేల్ కు నిధులను తరలిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టులన్నీ ఆంధ్రోళ్లకే దక్కుతున్నాయాన్న ఆయన కేసీఆర్ తన స్వార్థం కోసం సింగరేణి మైనింగ్ ఫండ్ గజ్వేల్ కు తరలిస్తున్నారన్నారు. ఆధిపత్య పాలకుల నిర్లక్ష్యంతో సిరులున్న సింగరేణి ప్రాంతం అభివృద్ధికి నోచుకోక నిరాధారణకు గురైందన్నారు. ప్రాణహిత గోదావరి నదుల మధ్య ఉన్న మంచిర్యాల జిల్లా సాగునీరుకు అందడంలేదన్నారు.
తుమ్మడిహాట్టిలో నిర్మించాల్సిన ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేసిన కేసీఆర్ కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసమే మేడిగడ్డలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లక్షల కోట్లు అప్పు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాలో 2.50 లక్షలకు సాగునీరు అందక ఎడారిగా మారిందన్నారు. టిఎస్పీఎస్సీ 16 పరీక్షల పేపర్లు లీకేజీ చేసి, ఉద్యోగాలను 10 లక్షల నుండి కోటి రూపాయలకు అమ్ముకున్న దొంగలు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నారని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమైన నరేంద్ర మోడీ యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల హక్కులను కాలరస్తున్న భాజపాను గూడల నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ దోపిడీ,గడీల పాలనను అంతం చేసి,జనాభాలో 90% ఉన్న బహుజనులకు రాజకీయ అధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో బహుజనుడిని ముఖ్యమంత్రి చేసేవరకు తమ పార్టీ పేద ప్రజల పట్ల పోరాడుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు బహుజనవాదన్ని గ్రామ,గ్రామాన వినిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తదనంతరం పలు పార్టీలకు చెందిన కార్యర్తలకు నీలి కండువాలు కప్పి,పార్టీ లోకి ఆహ్వానించారు.



# ముందస్తు అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటు

- పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**దేవరుప్పుల విశాలభారతి:** ఈ నెల 08న ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం పార్టీ నాయకులను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ నేడు నరేంద్రమోడీ వరంగల్ పర్యటనలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను తప్పా మిగతా పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బయటికి బిజెపి,బిఆర్ఎస్ కుస్తీలు పడుతున్నట్లు నటిస్తున్నా లోపల దోస్తీ పడుతున్నాయని ఏద్దేవా చేశారు.బిజెపికి ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయకుండా ఇతర పార్టీల ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం దొందూ దొందేనని విమర్శించారు.
అరెస్టయిన వారిలో సిపిఐ నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి,ఆయా పార్టీల నాయకులు యాకస్వామి, నాగరాజు,తదితరులను నాయకులున్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తాం

- బత్తిని వెంకన్న సిఐటియూ జిల్లా అధ్యక్షుడు



**దేవరుప్పుల విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె రెండవరోజు కు చేరుకుంది.ఈ నిరవధిక సమ్మెలో సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేవాల్లను తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులకు అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం త్రాగునీరు సరఫరా ఇతర పనుల్లో పాల్గొంటున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని. కనీస వేతనం 25వేలు చెల్లించాలని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి సంగి కరుణాకర్,ఉపాధ్యక్షులు గొడిశాల సోమయ్య,కొంగరి సుధాకర్,దరావత్ రమేశ్,సహాయ కార్యదర్శులు కారుపోతుల శంకర్,గుగులోతు రమేశ్,భాశిపాక ఎల్లయ్య,భాశిపాక లక్ష్మి,కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి,సహాయ కోశాధికారి గణగాని ఉప్పలయ్య,శోషల్ మీడియా కో ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ,కార్యవర్గ సభ్యులు ఉప్పుల ఐలయ్య, జోగు ఎల్లయ్య,జోగు కలమ్మ, బానోతు సైదులు, జాటోతు బుచ్చమ్మ,తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

- దీక్షను ప్రారంభిస్తున్న సిఐటియు కో కన్వీనర్ మర్లపాటి రేణుక.

**భద్రాచలం విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల రెండవ రోజు ప్రారంభమైన సమ్మె సమ్మెను ఉద్దేశించి సిఐటియు పట్టణ కన్వీనర్. ఎంబీనర్సా రెడ్డి ఏఐటియుసి పట్టణ నాయకులు విశ్వనాథం మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభమై శుక్రవారం రెండవ రోజు అని రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు సమస్యల పరిష్కారం కోసం దీక్షలో భాగస్వాములు అవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో కుటుంబ సభ్యులు పట్టించుకోకపోయినా చనిపోయిన మృత దేహాలను ఖననం చేసేదానిలో గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందున్నారని భద్రాచల పట్టణ అభివృద్ధిలోనూ పరిశుభ్రత లోనూ గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర కీలకమైనదని అటువంటి కార్మికులకు పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ప్రకారం 19,000 కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. ప్రతి కార్మికుడికి మూడు జతల యూనిఫాం అందించాలని ఈ డిమాండ్స్ అన్ని పరిష్కారం అయ్యేంతవరకు ఈ దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు. ఏఐటీయూసీ నాయకులు పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక. పట్టణ నాయకులు . ఎం శివాజీ.న్. నాగరాజు .జి. లక్ష్మీకాంత్ .చంటి. రవి. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి .చెన్నకేశవులు. రాయల రాములు. సాయి. ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

- గిరిజన సాంప్రదాయం నృత్యాలు,
- మాతంగితో ఊరేగింపు

**మణుగూరు విశాలభారతి :** దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో ఘనంగా బోనాల జాతర , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం చుట్టుపక్కల ఆదివాసుల గ్రామాలతో ముత్యాలమ్మ ఆషాడ మాస ముత్యాలమ్మ పూజలు, బోనాల జాతర పండుగ అంగ రంగ వైభోగంగా నిర్వహించారు.ఈ బోనాల జాతరకు చుట్టుపక్కల ఉన్న 60 గ్రామాల ప్రజలు పిల్లాపాపలతో హాజరయ్యారు రేగుపల్లి, తూర్పాక భద్రాచలం, కన్నాయిగూడెం, దుమ్ముగూడెం, సీతారాంపురం, మొండి కుంట, అశ్వాపురం, పాములపల్లి, బట్టీల గుంపు, బట్ట మల్లయ్య గుంపు, కమలాపురం, రాయి గూడెం, అన్నారం, కరకగూడెం, శివలింగాపురం, బాపనకుంట, రేగువెల్లి, ఎర్రకుంట వివిధ గ్రామ ప్రజలు ఈ బోనాల జాతరలో పాలుపంచుకున్నారు బోనాలతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో కొమ్ము వాయిద్యాలతో మాతంగితో ఊరంతా తిరిగి ఊరేగింపు చేశారు అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. అనంతరం దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, బోనాల పండుగ అని అన్నారు. మహిళలు తమ కుటుంబం, గ్రామ సంక్షేమం కొరకు అందరు బాగుండాలని పూజలు నిర్వహిస్తారని తెలిపారు.



## గ్లోస్టర్ వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించిన రేగా

**భద్రాచలం విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఎం జి గ్లోస్టర్ వాహనాన్ని రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లి తన వాహనాన్ని నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు, కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కి భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తోట తిరుపతి పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి, నక్క ప్రసాద్, పూజారి కృష్ణ, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఎండి ఆదం (వీడియో ఎడిటర్) యువజన నాయకులు సుగ్యాల శ్రీకాంత్, గుమ్మడివెల్లి సాయి , కోరి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మనఊరు మనబడి పాఠశాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్ విశాలభారతి:** మనఊరుమనబడి పాఠశాలల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మహబూబాబాద్ ఇంచార్జి కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మనఊరుమనబడి పాఠశాలల్లో ని పెండింగ్ పనులపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనఊరు,మనబడి పాఠశాలలో మండలాల వారీగా చేపట్టిన రెండవ దశ పనులలో భాగంగా ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్, స్లాబ్, కాంపౌండ్, మేజర్, మైనర్ సివిల్ పనులు,టాయిలెట్, డైనింగ్, పెయింటింగ్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, పూర్తి కాని పనులకు గల కారణాలను అవి ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పాఠశాలలు ఈ నెల చివరలో ఎన్ని అందుబాటులోకి వస్తాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు చేపట్టిన పాఠశాలల యొక్క పురోగతిని లిస్ట్ ను, పాఠాశాలల ఫోటోలతో నివేదికలు రేపు సాయంత్రం లోగా తెప్పించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చేవారం లోగా పెయింటింగ్ పనులకు సిద్ధంగా పాఠశాలల నివేదికను ఇవ్వాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో పనులను నిర్ణీత సమయంలో త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభానికి తయారు చెయ్యాలని అన్నారు.

## అద్దంకి సేవాట్రస్ట్ సేవలు అభినందనీయం

- ట్రస్ట్ ద్వారా ల్యాప్‌టాప్‌లు అందించిన మంత్రి కొప్పుల



**హైదరాబాద్ విశాల భారతి:** సేవా రంగంలో శ్రీనివాస మునిస్వామి రాధా అద్దంకి ఆయుర్వేద ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శ్రీనివాస మునిస్వామి రాధా అద్దంకి ఆయుర్వేద ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ శరత్ అద్దంకి విదేశాల్లో స్థిరపడిట్రస్ట్ నిర్వహిస్తూ గడిచిన రెండు సంవత్సరాలుగా అందరికి విద్య, అందరికీ ఆరోగ్యం అనే కార్యక్రమం చేపడుతుండటం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యా సంస్థలకు చెందిన 152 మంది విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా దాదాపు పది కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ట్రస్ట్ సేవలు అందించడం ద్వారా ఎంతో మంది పేదలకు మేలు చేసిన వారవుతారని పేర్కొన్నారు. ఒక్క విద్యారంగం లోనే కాకుండా ఆరోగ్య, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం ద్వారా పేదలకు వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. స్మార్టా ట్రస్ట్ కేవలం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లయితే పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయం చేస్తున్న ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులతో పాటు గురుకుల విద్యాసంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పాలకుర్తికి రైలు మార్గం కల మిగిలేనా

- పాలకుర్తి- సూర్యాపేట రైల్వే లైన్ కోసం సర్వే
- 2014లోనే కేంద్ర రైల్వే శాఖకు ఎంపీ ఆనంద భాస్కర్ ప్రతిపాదనలు
- రైల్వే లైన్ కోసం 2. 657.11 కోట్ల అంచనా వ్యయం




**పాలకుర్తి విశాలభారతి;** ఒక రైలు మార్గం అనేక సుదూర ప్రాంతాలను కలుపుతూ తద్వారా దీర్ఘకాలంలో ఆయా ప్రాంతాల మధ్య రవాణా సదుపాయాలు అలాగే ఉపాధి మార్గాలు మెరుగుపడతాయి, సరుకు రవాణాకు ఇది దోహదం చేస్తుంది, అందుకే గతంలో ఆదాయంతో సంబంధం లేకుండా వెనుకబడిన ప్రాంతాలకు రైల్వేశాఖ కొత్త లైన్లను మంజూరు చేసింది, 2014 సంవత్సరం లో అప్పటి రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాలకుర్తి సూర్యాపేట కొత్త రైల్వే లైన్ కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు, 2012 నుండి 2018 వరకు అనేకసార్లు రాజ్యసభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు, కాని కేంద్ర ప్రభుత్వం చిన్న చూపుతో సర్వేచేసి వదిలేశారు, ఘన్ పూర్ పాలకుర్తి వయా కొడకండ్ల తిరుమలగిరి సూర్యాపేట ఖమ్మం వరకు కొత్త రైల్వేలైన్ కోసం అప్పటి కేంద్ర రైల్వేశాఖ మంత్రి సదానంద గౌడ సురేష్ ప్రభులను కలిశారు ఆనంద భాస్కర్, సుమారు 91.7 కిలోమీటర్ల మేర రైల్వే మార్గానికి సర్వే చేయాలని దాని అంచనా వ్యయం 2. 657. 11 కోట్లు తో రైల్వే శాఖ మంత్రి సధానంద సురేష్ ప్రభు కు అంచనా వ్యాయాన్ని తెలిపారు, తర్వాత కొత్త రైల్వే ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం రైల్వే బడ్జెట్ పెట్టకపోవడం ఈ ప్రాంత వాసుల దురదృష్టం, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రజా అవసరాల కోసం ఇలాంటి రైల్వే మార్గాలను ఏర్పాటు చేయాలని అలాగే పాలకుర్తి రైల్వే లైన్ గురించి స్థానిక వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ చొరువ తీసుకొని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పార్లమెంట్ లోఈ అంశాన్ని ప్రస్తావించి పాలకుర్తి సూర్యాపేట కొత్త రైల్వే మార్గాన్ని మంజూరు చేయించవలసిందిగా పాలకుర్తి ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- గ్రామపంచాయతీ కార్మిక, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు విశాలభారతి:** ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల బెదిరింపు ధోరణులు మానుకొని వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని జేఏసీ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వలన తప్పనిసరి పరిస్థితులలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించవలసిన ప్రభుత్వం 1పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించిన చందంగా కలెక్టర్ల ద్వారా, డిపిఓల ద్వారా ఎంపీడీవోలపై, ఎం పి ఓ ల పై, కార్యదర్శులపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా చూడవలసిన బాధ్యత మీదే, వారు సమ్మెకు వెళితే వారి స్థానంలో తాత్కాలిక కార్మికులను నియమించండి అని, లేకపోతే మీపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకుంటున్నదని ఆరోపించారు. ఇది సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బెదిరింపు ధోరణలు మానుకొని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు బెదిరింపులకు భయపడకుండా ఐక్యంగా సమ్మెలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఐక్యంగా ఉంటే విజయం సాధిస్తామన్నారు. విడిపోతే ఓడిపోతామన్నారు






# మోడీ గో బ్యాక్.. దేశ ప్రజలకు చేసింది ఏమి లేదు!

-మండల కాంగ్రెస్ పార్టీ!


**పాలకుర్తి విశాలభారతి :** నేడు వరంగల్ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీని అడ్డుకుంటారనే నేపంతో పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. పాలకుర్తి పోలీసులు మండల కాంగ్రెస్ నాయకులు భైరు భార్గవ్ మాట్లాడుతూ "నరేంద్ర మోడీ దేశంలో ఉన్న నల్ల ధనాన్ని బయటికి తీసి పేద,మధ్య తరగతి కుటుంబాలకు 15 లక్షల చొప్పున బ్యాంకు అకౌంట్లో వేస్తా అని ఇంత వరకు వెయ్యలేదు కేంద్రంలో అధికారం లోకి వస్తే 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెయ్యలేదు అని గో బ్యాక్ మోడీ నినాదంతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అరెస్ట్ అయినా వారిలో మండల నాయకులు భైరు భార్గవ్ SC సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ST సెల్ అధ్యక్షులు లవుడ్యా భాస్కర్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్ తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కూనంనేని అరెస్టుపై పెల్లుబికిన నిరసన

- నల్ల దుస్తులతో కొత్తగూడెంలో నిరసన వెల్లువ
- తెలంగాణకు మోడీ ఏం చేశాడని పర్యటనలు
- భారత సమాజాన్ని నట్టేట ముంచుతున్న కాషాయ సర్కార్ ను సాగనంపుతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం విశాల భారతి:** విభజన చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ కక్షతో తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న నరేంద్ర మోడీకి తెలంగాణ గడ్డపై అడుగు పెట్టే నైతిక హక్కు లేదని గడిచిన తొమ్మిదేళ్ళలో తెలంగాణకు ఏం చుశారో చెప్పాలని నిలదీస్తున్న తెలంగాణ సమాజానికి సమాదానం చెప్పి ఇక్కడ పర్యటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ప్రశ్నించారు. విభజన హామీలను విస్మరించి మోడీ తెలంగాణ పర్యటిస్తున్న సందర్భంగా వరంగల్ లో సిపిఐ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకుల అరెస్టును నిరసిస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైటాయించి, పోర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తంచేశారు. మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజల మధ్య చిచ్చు రేపుతున్నారని, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న బిజెపికి తెలంగాణలో స్థానం ఇవ్వబోమన్నారు. తెలంగాణకు ఏ ఒక్క మేలు చేయకుండా తెలంగాణలో మోడీ అడుగు పెడుతున్న జూలై 8న రోజు తెలంగాణ ప్రజలకు చీకటి రోజన్నారు. వరంగల్ అరెస్టు చేసిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నేతలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై. శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, ప్రజా సంఘాల నాయకులు భాగ్యలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, జ్యోతి, పుట్టి భాగ్యలక్ష్మి, యాకూబ్, లావణ్య, రుక్సానా పాల్గొన్నారు.

## పి.వై.ఎల్ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ అక్రమ అరెస్టును ఖండించండి



**వరంగల్ -విశాలభారతి :** ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎలకంటి రాజేందర్ ను అక్రమంగా నర్సంపేట పోలీసులు అరెస్టుచేయడాన్ని పి.వై.ఎల్ రాష్ట్రకమిటీ ఖండిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్ తెలిపారు. వరంగల్ నగరానికి ప్రధానమంత్రి మోడి వస్తున్న సందర్భంగా అక్రమ అరెస్టులు చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి అరెస్టులు దేశంలో రాష్ట్రంలో ముఖ్య మంత్రులు,ప్రధాన మంత్రి వచ్చిన ప్రతి సందర్భంగా ప్రజా ఉద్యమకారులనుఅరెస్టుచేయడం హాస్యాస్పదమైనది. ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధిజీవులు ,శఇలాంటి అరెస్టులపై స్పందించి, భవిష్యత్తులో అక్రమ అరెస్టులు జరగకుండా ప్రజా చైతన్య వెల్లువ, ఉద్యమ గొంతుక వినిపించాలని కోరారు.



## మృతిని కుటుంబానికి అండగా అమ్మ చారిటబుల్

**పాలకుర్తి విశాలభారతి :** పాలకుర్తి మండల కేంద్రంలో వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మామిండ్ల మల్లయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన ట్రస్ట్ ప్రతినిధులు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తిరునగరి రాధ రిటైర్ టీచర్ సహకారంతో25 కేజీల బియ్యం నెలకు సరిపడానిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,దాసరి మధు మామిడ్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ గో బ్యాక్

-దేశ ప్రజలకు చేసింది ఏమి లేదు!
-మండల కాంగ్రెస్ పార్టీ!

**పాలకుర్తి విశాలభారతి :** నేడు వరంగల్ పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీని అడ్డుకుంటారనే నేపంతో పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. పాలకుర్తి పోలీసులు మండల కాంగ్రెస్ నాయకులు భైరు భార్గవ్ మాట్లాడుతూ "నరేంద్ర మోడీ దేశంలో ఉన్న నల్ల ధనాన్ని బయటికి తీసి పేద,మధ్య తరగతి కుటుంబాలకు 15 లక్షల చొప్పున బ్యాంకు అకౌంట్లో వేస్తా అని ఇంత వరకు వెయ్యలేదు కేంద్రంలో అధికారం లోకి వస్తే 5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెయ్యలేదు అని గో బ్యాక్ మోడీ నినాదంతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అరెస్ట్ అయినా వారిలో మండల నాయకులు భైరు భార్గవ్ SC సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ST సెల్ అధ్యక్షులు లవుడ్యా భాస్కర్ నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్ తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## అణిచివేతతో ఉద్యమాలు ఆపలేరు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు

**అశ్వాపురం విశాలభారతి:** రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాలని, మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ, వరంగల్ లో జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. అశ్వాపురం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర పునర్విభజనలో భాగంగా ఇచ్చినటువంటి హామీలు బయ్యారం స్టీల్ ప్లాంట్, మైనింగ్ యూనివర్సిటీలు, నవోదయ కేంద్రీయ విద్యాలయాలు, ఐఐఎం, మరియు ఐఐటి లు తెలంగాణలో వెంటనే నెలకొల్పాలని అన్నారు. అలాగే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి, బ్యాంకులు, ఎల్ ఐ సీ లు,మరియు ఉక్కు రక్షణ, తదితర రంగాలను ప్రైవేటుపరం చేసే చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసే చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సిబిఐ,ఈడి, ఎలక్షన్ కమిషన్ మొదలకు సంస్థలను తమ స్వార్థానికి ఉపయోగించుకుంటుందని, ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సందర్భంగా అన్యాయంగా అరెస్టు చేసిన కామ్రేడ్ కూనంనేని సాంబశివ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




# జీవో నెంబర్ 46 తోనే న్యాయం

**ఓయూ విశాలభారతి:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 46 కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్దులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అభ్యర్దులు శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ వీ సపోర్ట్ జీవో నంబర్ 46 అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు రాజశేఖర్, రమేష్, పృథ్వి, శివ, వంశీ, వినోద్, బాబు నాయక్, క్రిష్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ లో ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ 46 ను కొందరు కావాలని రద్దు చేయాలంటూ తమ స్వార్థం కోసం ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో ఎవరూ అధైర్య పడవద్దని రాష్ట్రంలో ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్దులు అందరూ ఈ జీవో ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దీని వల్ల అందరికీ న్యాయం జరుగుతుందని, కొంతమంది అభ్యర్థులు స్వలాభం కోసం జీవో రద్దు కోరడం జరుగుతుందన్నారు. దీనిని రద్దు చేస్తే కొన్ని జిల్లాల అభ్యర్థులకే అధిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల పోరాటానికి
# సిపిఎం సంఘీభావం

**నూతనకల్ విశాలభారతి:** మండల కేంద్రం లోని ఎంపిడిఓ ఆఫీస్ ముందు పోరాటం చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది కి సిపిఎం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని ,కార్మికుడు చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ,మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని ప్రతి కార్మికుడికి 19 500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బత్తుల సోమయ్య, బత్తుల తిరుమలేష్, పోలేపాక శీను ,ఉప్పునూతల రమేష్ ,పంతం వెంకన్న ,బత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**జఫర్‌గఢ్ విశాలభారతి:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల అభివృద్ధి చేయాలన్నారు.అదేవిధంగా పెరిగిన ధరలకు అను కూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,అన్నీ ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,బాత్రూముల సమస్యలను పరిష్కరించా లని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తరుణ్ నాయక్,మండల కార్యదర్శి అర్జున్,అరుణ్,శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రెండోవ రోజు గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె

**శాలిగౌరారం విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు రెండోవ రోజు శుక్రవారం మండల జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీసం వేతనం 19 వేల 500 అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలన్నారు .పి ఆర్ సి లో నిర్ణయించిన వేతనాలను అమలు చేయాలన్నారు. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం శ్రీపర్లకు 15,600 రూపాయలను పంపు ఆపరేటర్లు ,ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్లు బిల్ కలెక్టర్లకు 19500 అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగేష్ప్రధాన కార్యదర్శి వెంకన్న కోశాధికారి మల్లేష్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు బండి వీరయ్య గోని గంగారాములు,గుండ్ల సైదులు,వేముల లింగస్వామి, వేముల పాపయ్య,బోడ నర్సిమ్మ,అమిన్, ఎల్లయ్య,మల్లయ్య,గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల డిమాండ్ సాధన కోసం

- ఓయూ లో ఛలో ఢిల్లీ ధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన వెంకన్న గౌడ్..




**ఓయూ విశాలభారతి :** కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో కులగణన చేయాలని అత్యధికంగా ఉన్న బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండి చెరువు వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27వ తేదీన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఛలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం పోస్టర్ను ముఖ్యఅతిథిగా వెంకన్న గౌడ్ హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27, 28న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి బీసీ విద్యార్థి మేధావులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరిగే జన గణనలో బీసీ కుల గణన చేపట్టాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు కేంద్ర రాష్ట్రాల్లో అన్యాయమే జరుగుతుందని, నేటి పాలకులు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 542 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే, అందులో 80 మంది మాత్రమే బీసీ సభ్యులు ఉన్నారన్నారు. అసెంబ్లీలో 119 మంది శాసనసభ్యులు ఉంటే అందులో బీసీ లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ బీసీలకు 60 అసెంబ్లీ స్థానాలు ఇస్తుందో ఆ పార్టీలకే బీసీల మద్దతు ఉంటుందన్నారు. బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసి అధ్యక్షులు కమ్మంపాటి సత్యనారాయణ ప్రజాపతి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, నరేందర్, మల్లేష్ యాదవ్, అనిల్, మణి కుమార్, జయచంద్ర, సురేష్, కళ్యాణ్ ,సురేందర్, మణిచంద్ర , లింగస్వామి, అరుణ్ కుమార్, శ్రీనివాస్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలే సంక్షేమమే ధ్యేయం

**తుర్కయంజాల్, విశాలభారతి:** పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ సర్కార్ పనిచేస్తోందని సీనియర్ నాయకులు కొంతం యాదిరెడ్డి అన్నారు. ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ పరిధి 18వ వార్డు అధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సమావేశానికి పార్టీ ఇన్‌చార్జ్ కొంతం యాదిరెడ్డి హాజరై మాట్లాడారు. కేసీఆర్ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రలజకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత పరచాలని సూచించారు. బీఆర్ఎస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో హ్యాట్రిక్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, నరేందర్, సాయి, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీలు చైతన్యవంతం కావాలి

**పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు**

**జఫర్‌గఢ్ విశాలభారతి:** సమస్యలపై పద్మశాలీలు చైతన్యవంతం కావాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు పిలుపునిచ్చారు.సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జఫర్ గడ్ మండల కేంద్రంలో శుక్రవారం సంఘం జిల్లా ప్రతినిధులు పరిశీలించి సమీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ..సభ్యత్వ నమోదు జిల్లాలో ముమ్మరంగా సాగుతోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా నిర్ణయించినట్లు, జిల్లాలో ఇప్పటికే మూడు వేల మంది పద్మశాలి కులస్తులు సభ్యులుగా చేరారన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడి ఎన్నిక ఆగస్టు 6వ తేదీన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతిలో జరగనుందని ఆయన తెలిపారు.ఇందుకోసం జిల్లాలో జనగామ, పాలకుర్తి స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్ లలో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పద్మశాలీలు తమ సంఘం అధ్యక్షుడిని ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా ఎన్నుకునేందుకు గాను తొలిసారిగా రాష్ట్రంలో ఓటింగ్ పద్ధతిని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఆయా గ్రామాల పద్మశాలీలు సభ్యులుగా చేరి ఓటింగ్ లో పాల్గొనాలని బాలరాజు కోరారు.అలాగే వెనుకబడిన చేతి కుల వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని పద్మశాలీలకు వర్తింప జేయాలని,చేనేత వృత్తిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సామల పరమేశ్వర్, మండల అధ్యక్షుడు డాక్టర్ మామిడాల సోమ నారాయణ,మండల ప్రతినిధి ఈరబత్తిని అంజయ్య,జఫర్ గడ్ టౌన్ అధ్యక్షులు బైరి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు మంగళంపల్లి అంజయ్య, బైరి నర్సింగం, చింతల రమేష్, బైరి అనిల్, ఈగ పవన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార పంపిణీ

- గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్టు స్ఫూర్తితో అల్పాహారం పంపిణీ
- గండూరి రామస్వామి, జానకమ్మ సత్యనారాయణ, జోనా ల జ్ఞాపకార్థం గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**సూర్యాపేటవిశాలభారతి:** గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్ట్ సేవల స్ఫూర్తితో ప్రభుత్వ హాస్పిటల్ లో 365 రోజుల పాటు రోగులకు రోగుల బంధువులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,నాయకులు మల్లు వెంకట్రామిరెడ్డి లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 365 రోజులపాటు గండూరి రామస్వామి, జానకమ్మ సత్యనారాయణ, జోనాల జ్ఞాపకార్థం గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సోమ నందిని పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి తన తల్లి సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా చిన్నారులకు నోటు పుస్తకాల పంపిణీ, యువతకు క్రీడల కిట్లు, ఆపదలో ఉన్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. వారి స్ఫూర్తితో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ చుట్టుపక్కల మారుమూల గ్రామాల నుండి వైద్యం నిమిత్తం సూర్యాపేటకు వస్తున్న రోగులకు రోగుల బంధువులకు అల్పాహారం ఏర్పాటు చేయడం హర్ష నియమన్నారు. చిన్నారి నందిని తన పుట్టినరోజును రోగుల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి కొలువు సాధించి పేదలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమ ప్రవీణ్, సరిత, పారేపల్లి పూజ శ్రీ, జూలకంటి నాగరాజు సిరి మోత్కూరి మధు, వంగవీటి రమేష్, తేరటపల్లి సతీష్, మంచాల శ్రీనివాస్, నామా వేణు, కందిబండ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.




# వడ్డీ రాయితీ రుణాల పంపిణీ

**బాల్కొండవిశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను,ఐకెపి ద్వారా వచ్చే పథకాలను ప్రతి సంఘం సభ్యురాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భీమ్‌గల్ జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి,ఎంపిపి ఆర్మూర్ మహేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు రూ.22లక్షల వడ్డీ రాయితీ రుణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాపూర్ మహిళ సంఘాలు 55 ఏ గ్రేడ్ లో ఉన్నందున ప్రభుత్వం ద్వారా వడ్డీ రాయితీ ఎక్కువ రావడం జరిగిందని అన్నారు. మహిళ సంఘాలు అన్ని సక్రమంగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు.వడ్డీ రాయితీ మండలంలో ఎక్కువగా ఈ గ్రామానికి రావడంతో మంత్రి ప్రశాంత్ రెడ్డికి మహిళ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపియం కుంట శ్రీనివాస్, సీనియర్ సిసి పురస్తు నరేష్, సొసైటీ వైస్ చైర్మన్ శోభన్,సర్పంచ్ బండారి సత్యం, ఎంపీటీసీ లక్ష్మి రాజేందర్ గౌడ్,ఎంపీడీవో రాజేశ్వర్,వివోఏ రత్నాకర్ గౌడ్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.







# ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు

**జనగామవిశాలభారతి:** జనగామలో సంగారెడ్డి శాసనసభ్యులు జగ్గారెడ్డి జన్మదిన వేడుకలను సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమ్రాడి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్రడి రాజు మాట్లాడుతూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు చేస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎదిగిన జంగా రెడ్డివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె ఆగదు

**మోతెవిశాలభారతి:** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని యంపిడిఒ కార్యాలయం ముందు రెండవ రోజు పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు నిరసన దీక్ష చేపట్టారు అనంతరం రవి చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామ అభివృద్ధి కి పాటు పడుతున్నారని కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొమ్మ అక్కులు తిరుపతయ్య వెంకటేశ్వర్లు స్కైలాబ్ గురువయ్య నాగమణి శాంత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హడావిడి షురూ







**అపోజిషన్ లీడర్లకు రెడ్ కార్పెట్**

**నిజామాబాద్ బ్యూరో-విశాల భారతి:**

అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందడి మొదలైంది. అధికార బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, ఎంఐఎం పార్టీలు ప్రజల్లోకి వెళ్లడంపై దృష్టిసారించాయి.సరికొత్త కార్యాచరణ రూపొందించు కుంటూ ముందుకు వెళ్తున్నాయి. క్షేత్రస్థాయిలో తన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుని కార్యక్రమం ఏదైనా పార్టీ పరంగా గుర్తింపు పొందేలా హడావిడి చేస్తున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది. పార్టీల పరంగా టికెట్లు ఎవరికి వస్తాయనే విషయం పక్కనబెడితే ప్రజల్లో దూసుకెళ్లేందుకు వ్యూహాలు ప్రతివ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. జిల్లాలో ఎన్నికల వేడి రాజుకుంది. ప్రతిపక్షాలు అభ్యర్థుల ఖరారు వేటలో ఉండగానే సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల హడావుడికి తెర లేపారు.ముందస్తుపై సీఎం కేసీఆర్ ప్రకటన చేశారో లేదో బీఆర్ఎస్ లీడర్లు ముందు జాగ్రత్త పడుతున్నారు. నియోజకవర్గాల్లో తమ ఓటు బ్యాంక్‌ను పదిలం చేసుకునే పనిలో పడ్డారు. అచ్చంగా చెప్పాలంటే ఎన్నికల ప్రచారాన్ని షురూ చేశారని చెప్పవచ్చు. నియోజకవర్గంలో సిట్టింగ్‌లకు సీట్లు ఖరారు చేసి మొన్నటి వరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు.మొన్నటి వరకు హైదరాబాద్ వీడి సొంత నియోజకవర్గానికి రావాలంటే అప్పుడప్పుడు వచ్చిపోయే లీడర్లు సర్వేలు ఇచ్చిన షాక్‌లతో నియోజకవర్గాలను వీడడం లేదు.ప్రధానంగా సీఎం కేసీఆర్ నిర్వహించిన సర్వేల్లో పరిస్థితి బాగాలేదని వచ్చిన ఎమ్మెల్యేలయితే నియోజకవర్గాలను వీడేందుకు ఇష్టపడడం లేదు. ప్రజలతో మమేకమయ్యేందుకు కుస్తీ పడుతున్నారు. రెండు దఫాలుగా సిట్టింగ్‌లుగా ఉన్నప్పటికీ నియోజకవర్గ డెవలప్‌మెంట్ విషయంలో నిధులు రప్పించడంలో రికార్డులు ఒక విధంగా ఉండగా క్షేత్రస్థాయిలో మరో విధంగా ఉండడంతో పాటు బల్దియా, స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు కమలం పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు షాక్‌లు ఇచ్చే విధంగా చాలా స్థానాలను కైవసం చేసుకునే విషయం తెల్సిందే. బీజేపీ తొలిసారి మున్సిపాలిటీల్లో, జిల్లా పరిషత్‌లలో, మండల పరిషత్‌లలో బోణి కొట్టే స్థాయికి చేరడంతో షాక్ తినడం ఎమ్మెల్యేల వంతైంది. ఇప్పటి వరకు తమకు బీజేపీయే ప్రత్యర్థి అని నమ్మిన లీడర్లకు కర్ణాటకలో హస్తం పార్టీ హవా నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతుండడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించారు. బల్దియా స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ ఓటర్ దేవుళ్ళను శరణు అంటున్నారు. ప్రధానంగా కుల సంఘాలను, యువజన సంఘాలను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లీడర్లయిన, క్యాడర్ అయినా వీడకుండా పార్టీలో చేర్చుకునేందుకు వెంపర్లాడు తున్నారు. వారి కోసం ఎర్ర తివాచి పరిచారు. మొన్నటి వరకు ఇచ్చిన దళితబంధు లబ్దిదారులలో కొత్తగా ఇతర పార్టీలో నుంచి చేరిన వారికే ప్రాధాన్యత ఇచ్చారంటే ఎమ్మెల్యేలు ఏ స్థాయిలోనైనా ఓటర్లను ఆకర్షించుకునేందుకు తగ్గేదేలేదంటున్నారు. తాజాగా బీసీ కులాలకు ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో వారికే ప్రాధాన్యత అంటూ ప్రచారం జోరుగా సాగుతుంది. దాని విధివిధానాలు రాకముందే లబ్దిదారుల సర్వే జరుగుతుంది.ఎమ్మెల్యేలు చెప్పిన వారికి మాత్రమే ఐకేసీ, మెప్మా ఆధ్వర్యంలో వివరాలను సేకరించడం జరుగుతుందనే వాదనలు ఉన్నాయి. దళిత బంధు ఈసారి నియోజకవర్గానికి 1100చొప్పున కేటాయించడంతో మొన్నటి వరకు దాని కేటాయింపులో జరిగిన కాసుల వేటపై విమర్శలు వచ్చిన విషయం తెల్సిందే. సీఎం వార్నింగ్‌తో లబ్దిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు ఆచితూచిగా వ్యవహరిస్తున్నారు. ఇక ఇన్ని రోజులుగా నియోజకవర్గాల్లో జరగని ప్రొసిడింగ్‌ల వ్యవహారం ప్రతి నియోజకవర్గంలో జోరందుకుంది. కుల సంఘాల నాయకులు అడిగిందే తడవుగా భవనాల నిర్మాణాల స్థలాలను కేటాయింపులు జరుగుతున్నాయి. అవి ప్రభుత్వ అనుమతితో నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అని సంశయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేగాకుండా లక్షల రూపాయల ప్రొసిడింగ్‌లను అందజేస్తున్నారు. వారు అడుగడం, మేము ఇవ్వక పోవడం అన్న చందంగా అడిగిన వారికి కాదనకుండా ప్రొసిడింగ్‌లు ఇస్తున్నారు.

బడ్జెట్ సమావేశాలు ముగిసి సంక్షేమ పథకాలకు నిధులు లేవని ప్రభుత్వం చెబుతుండగా వేతనాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ప్రతిపక్షాలు చెబుతుండగా ఎమ్మెల్యేలు ఇచ్చే ప్రొసిడింగ్‌ల ప్రకారం నిధులు వస్తాయా లేక ఇదంతా ఎలక్షన్ స్టంటా అని ప్రొసిడింగ్‌లు తీసుకున్న వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఎమ్మెల్యేలను కలువాలంటే హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దానికి తోడు అపాయింట్ మెంట్ దొరకడం కష్టంగా ఉండేది. మొన్నటి వరకు స్థానికంగా ఉన్న పదవులు అడిగిన ఇవ్వని లీడర్లు ఇప్పుడు మాత్రం గెలువగానే మీకే పదవులు అంటూ పదవులను ఎర వేస్తున్నారని చెప్పవచ్చు. ద్వితీయ శ్రేణి నాయకులను ఎన్నడు పట్టించుకోని ఎమ్మెల్యేలు ఇప్పుడు వారిని అప్యాయంగా పలుకరిస్తూ ఏమైనా పని ఉంటే చేసుకోవాలని కలిసినదుద్దా మంటూ బుజ్జగించే పనిలో పడ్డారు. ఎమ్మెల్యేల తీరుతో అధికార పార్టీలో మొన్నటి వరకు అంటిముట్టనట్లు ఉన్న నేతలు తమకు ఎలక్షన్ వస్తే గానీ ఎమ్మెల్యేలకు తాము గుర్తు రాలేదని బాహాటంగానే చెబుతున్నారు. ప్రధానంగా పార్టీలో ఉన్నప్పటికీ తమకంటే ప్రత్యర్థి పార్టీకి చెందిన లీడర్లతో లోపాయికారిగా వారికి పనులు చేసి పెట్టారనే ఆరోపణలు చేస్తున్నారు. ఎంఐఎం బలంగా ఉన్న చోట అధికార పార్టీ లీడర్లను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు ఏమి అడిగిన అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కంటే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని క్యాడరే వాపోతుంది.

మొత్తానికి ఎన్నికల వాతావరణం షురూ అయినట్లుగా నియోజకవర్గాల్లో ఎలాంటి కార్యక్రమాలైనా ఎమ్మెల్యేలు వదులుకోవడం లేదు. దసరా వరకు ముందస్తు ఎన్నికల నోటిఫికేషన్ రావడం ఖాయమని అప్పటి వరకు సీఎం కేసీఆర్ నిర్వహించే సర్వేల గ్రాఫ్‌లో తక్కువగా ఉండకుండా ఉండేందుకు ఎమ్మెల్యేలు పడరాని పాట్లు పడుతున్నారు. సోషల్ మీడియానునమ్ముకుని క్యాడర్ తో పాటు ఓటర్లను ఆకర్షించేందుకు చేయని ప్రయత్నం లేదంటే అతిశయోక్తి కాదు. ఓటర్లతో పాటు ప్రజలను ఎమ్మెల్యేలు దగ్గరగా ఉండి పట్టించుకోవడం చూస్తూ ఆశ్చర్యపోతున్నారు. ఈ వ్యవహారమంతా నోటిపికేషన్ పడే వరకు ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి






**పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ధర్నా.**

**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీను అరికట్టాలని పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా సకాలంలో పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ ఇప్పటివరకు ఇవ్వలేదని, శిథిలావస్థలో అనేక పాఠశాలలు ఉన్నాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,డీఈవో,ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలనిఅన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ విద్యా సంస్థలలో పుస్తకాలు యూనిఫామ్స్ అమ్ముతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిజామాబాద్ నగరంలో కనీస నిబంధనలు పాటించని శ్రీ చైతన్య, నారాయణ,పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్. జిల్లా నాయకులు మనోజ్ ,సునీల్, నిఖిల్ నగర నాయకులు విజయ్, గంగాధర్,సాయి.బన్నీ 50 మంది పి.డి.ఎస్.యూ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం

**- భీఆర్ఎస్ యువజన నాయకుడు నల్ల శ్యాంసన్**

**దేవరుప్పుల విశాలభారతి:** రక్తదానంతో మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన భీఆర్ఎస్ యువజన నాయకుడు నల్ల శ్యాంసన్ అన్నాడు. శుక్రవారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ ఏరియా హాస్పిటల్ లో రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాల సమయంలో మనము ఒకరి ప్రాణాలు నిలబెట్టినవారము అవుతామని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని బట్టి పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకల సందర్భంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.




## లస్తీనా ప్రజల పై ఇజ్రాయిల్ కుట్రపూరిత దాడులు ఆపాలి

**నల్లగొండ విశాలభారతి:** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ కుట్రపూరితంగా జరుపుతున్న చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య అన్నారు పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని నిరసిస్తూ అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి అతిపెద్ద జెనిన్, గజా పై ఇజ్రాయిల్ మిలిటరీ దాడి చేసి స్వాధీనం చేస్తుందని అన్నారు. సాధారణ ప్రజానీకం నివసించే చోట అధునాతన ఆయుధాలతో క్రూరమైన దాడికి ఇజ్రాయిల్ పాల్పడుతుందని ఆరోపించారు. ఈ దాడుల్లో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి దాడులు యుద్ధం నేరంగా పరిగణించి దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశంలోని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన నాయకుని పై మూత్ర విసర్జన చేసిన సంఘటనను తీవ్రంగా ఖండించారు మనిషి మనిషిపై విద్వేషాలు ద్వేషాలు పెంచుకొన దాడులకు పాల్పడుతూ శాంతికి విఘాతం కలుగుతుందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అరికట్టాలని కోరారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష వర్గం, సీనియర్ న్యాయవాది అనంతుల శంకరయ్య,కట్ట వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు ముండ్ల ముత్యాలు,టి వెంకటేశ్వర్లు,బరిగెల వెంకటేష్, లెనిన్, జమీర్, పండరి,మదర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు




## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల విశాలభారతి:** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ సమ్మె పిలుపులో భాగంగా మునగాల మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో ఐ ఎఫ్ టి యూ నాయకులు డి రవి, సి ఐ టి యు నాయకులు స్వరాజ్యం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఫాయి కార్మికులు నిజమైన దేవుళ్ళని సెల్యూట్ పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, స్వచ్ఛభారత్ లో ముందు బాగాన ఉన్న పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవో నెంబర్ 60 ప్రకారం 19600 వేతనం పెంచి, పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతి కార్మికులకు ప్రమాద భీమా 10 లక్షలు సాధారణ మరణానికి ఐదు లక్షలు, బట్టలు, చెప్పులు, ఆయిల్, సబ్బులు, పరికరాలు ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరోక్షంగా అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుదాం సరికాదని వారన్నారు. తమన న్యాయమైన డిమాండ్ల కోసం మాత్రమే సమ్మెలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురవమ్మ, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, ముత్తయ్య, వెంకన్న, రాము, రమేష్, నాగేంద్ర, రేణుక, రాములమ్మ, మరియమ్మ, కుమారి, గోపయ్య, సీతారాములు పాల్గొన్నారు.




## ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే ఇజ్రాయిల్ చర్యలు సముచితం కాదు

**అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ**

**సూర్యాపేటవిశాలభారతి:** పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తున్నట్లు అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో శుక్రవారం ఏఐపీఎస్ఓ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రపంచశాంతికి విఘాతం కలిగేలా ఇజ్రాయిల్ చర్యలు ఏమాత్రం సముచితం కాదని తెలిపారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం జరుగుతున్న దాడులలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని కావున తక్షణమే ఆ దాడిని నిలిపివేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత శాంతి సంఘం సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చామల అశోక్, అనంతుల మల్లేశ్వరి, జిల్లా సహాయకార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గోపగాని రవి, నరేష్, నరేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## గులాబీ జెండాను మళ్లీ ఎగరవేద్దాం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మోతెవిశాలభారతి:** కోదాడ నియోజకవర్గం నుంచి మరొక సారి గులాబీ జెండాను ఎగుర వేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు లోని శ్రీనివాస పంక్షన్ హాలో మండల బిఆర్ యస్ పార్టీ సర్వసభ్య సమావేశం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి వార్డులో ముగ్గురు చొప్పున ఎన్నిక చేసుకొని పార్టీని అధికారంలోకి తీసుకోవచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో కంటే ఎక్కువ మెజారిటీని సాధించి అధికారం దక్కించుకావాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ లో కొత్తగా వివిధ పార్టీల నుంచి చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ మండల అధ్యక్షులు శీలం సైదులు పి ఎ పి యస్ చైర్మన్ కొండ పల్లి వెంకట్ రెడ్డి అరె లింగా రెడ్డి ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ యూత్ అధ్యక్షులు జానీ పాష యం పి టి సి ల పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న సర్పంచ్ ల పోరం అధ్యక్షులు పోనుగోటి నర్సింహా రావు జిల్లా నాయకులు జిల్లపల్లి ముత్తయ్య వివిధ గ్రామాల సర్పంచ్ లు యం పి టి సి లు గ్రామ శాఖ అధ్యక్షులు ఇండ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## తుర్కయంజాల్ లో రాజకీయ రగడ

**మున్సిపల్ భవనానికి ఇరువర్గాల శంకుస్థాపన**

**తుర్కయంజాల్ విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన భవనం భూమి పూజ న విషయంలో రాజకీయ రగడ కొనసాగుతోంది. గతంలో మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో శుక్రవారం కాంగ్రెస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు భూమిపూజ చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఘటన స్థలికి వెళ్లి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపాలిటి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్మన్, కమీషనర్ ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే వస్తున్నాడని తెలిసి హడావుడిగా కాంగ్రెస్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కొంత మంది కౌన్సిలర్లు వెళ్లి శంకుస్థాపన చేయడం దారుణమన్నారు. అభివృద్ధి లో ఎమ్మెల్యే కలుపుకపోతుంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్ పర్సన్ ఎమ్మెల్యేకు ఏ మాత్రం సహకరించకుండా ఒంటెద్దు పోకడ పోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. మున్సిపల్ అభివృద్ధి కి ఎమ్మెల్యే 10 కోట్లు మంజూరు చేస్తే అభివృద్ధి పనులను ఆపడానికి కోర్టుకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, బిఆర్ ఎస్ నాయకులు గుండ్ల రాజిరెడ్డి, పోలిశెట్టి ప్రేమ కుమార్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, తావుల శ్రీనాథ్, మల్లెల ఉపేందర్, గౌని వినోద్, ఆర్ల కృష్ణ, రాయబండి శ్రీకాంత్ చారి, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట





- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- జిన్నారంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు
- దర్గాలో నీలం మధు ప్రత్యేక ప్రార్థనలు

**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో హజరత్ గరీబ్ షా వలి దర్గా ఉర్స ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ఉత్సవాల్లో నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. బైక్ ర్యాలీ తో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ముస్లిం విద్యార్థుల విద్య, ముస్లింలు సామాజికంగా ఎదిగేందుకు అనేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సిఎం కేసీఆర్ కు ముస్లింలు అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తాను అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దర్గాలో ప్రార్థించినట్టు నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమియుద్దిన్, జాకీరుద్దీన్, గులమ్ దస్తగిరి, సిద్దిక్, సజిత్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, శేఖర్, సత్య నారాయణ, శంకర్, వినోద్, రవి, ముస్లిం సోదరులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్లు పంపిణి


**పటాన్ చెరు విశాలభారతి :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ అధ్వర్యంలో ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్లను అందించగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుతారని, వారికి స్వచ్ఛంధ సంస్థలు చేయూత అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి లక్ష్యాన్ని సాధించుకావాలని కోరారు. సేల్స్ ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ సంస్థ ప్రతినిధులు అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని త్వరలోనే మరమ్మతుల చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ కోఆర్డినేటర్ శేకర్, టీచర్ రజిత, సర్కిల్ అధ్యక్షుడు నరసింహ, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అజీముద్దీన్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, మైనారిటీ నాయకులు గౌస్, కుతుబుద్దిన్ పాల్గొన్నారు.





## దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్


**పటాన్ చెరు విశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





## సిఆర్ పిఎఫ్ జవాన్ ఔదార్యం

**మణుగూరు విశాలభారతి:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట కు చెందిన సిరికొండ శ్రీనివాస్ కుటుంబానికి స్థానిక విఠల్ రావు నగర్ కి చెందిన సిఆర్ పి ఫ్ జవాన్ గుగులోత్ రమేష్ మరియు సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు సంయుక్తంగా శ్రీనివాస్ నివాస గృహం రాజుపేట లో క్వింటా బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ 15 రోజులు క్రితం బూర్గంపాడు మండలం లో జరిగిన ఆటోని కారు ఢీకొన్న ప్రమాదంలో శ్రీనివాస్ మృతి చెందడం బాధాకరమని అన్నారు పది సంవత్సరాల క్రితం శ్రీనివాస్ భార్య నిర్మల అనారోగ్యంతో మృతి చెందిందని అమ్మ నాన్నల మృతితో కుమారుడు కుమార్తె అనాధలయ్యారని ఆయన అన్నారు, శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, శ్రీనివాస్ ది నిరుపేద కుటుంబం అని కుమారుడు దేవేందర్ ఐటిఐ వెల్డర్ పూర్తి చేసి సింగరేణి లో అప్రెంటిస్ కోసం దరఖాస్తు చేసుకున్నాడని కుమార్తె ప్రియాంక హైదరాబాదులో బీఎస్సీ నర్సింగ్ చేస్తోందని వీరి చదువులకు దాతలు ఆర్థిక సాయం అందజేయాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా బియ్యాన్ని వితరణగా అందజేసిన దాతలను ఆయన అభినందించారు ఈ కార్యక్రమం లో సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు ఏ మంగీలాల్, కె వీర్రాజు, వి శంకర్ నాయక్, ఐ గోపి, యు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో అధికారంలో వచ్చేది మనమే

- పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దాం
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీ 111, 112 నూతన కమిటీల నియామకం

**పటాన్ చెరు విశాలభారతి:** తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 111,112 జీహెచ్ఎంసీ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాలను కాట శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. శాలువాలు వేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసే పార్టీని బలుపతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**భారతినగర్ డివిజన్ నూతన కమిటీ..**
భారతినగర్ డివిజన్ నూతన కమిటీ అధ్యక్షునిగా ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆర్ వినోద్, ప్రధాన కార్యదర్శులుగా శంకర్, హరీష్ కుమార్, గిరి, కోశాధికారిగా మీరాజ్ నియమితులయ్యారు.

**రామచంద్రపురం డివిజన్ నూతన కమిటీ..**
రామచంద్రపురం డివిజన్ నూతన కమిటీ అధ్యక్షునిగా ఈశ్వర్ సింగ్, ఉపాధ్యక్షునిగా నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నగేష్, పాషా, సామ్రాట్, కోశాధికారిగా జగన్ నియమితులయ్యారు.



## అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శశిధర్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులుగా మహేష్, రమేష్ యాదవ్, కోశాధికారిగా సుధాకర్ యాదవ్ ను నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నూతన కార్యవర్గాన్ని అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఇక భవిష్యత్తంతా కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు మున్నా, లావణ్య శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

## గృహప్రవేశాలు ఎన్ని..



- మాటలు కోటలు దాటిన చేతలు గడప దాటలేదు.
- బిజెపి నాయకురాలు ఎం. రాజేశ్వరి..

**మెట్టుగూడ, విశాలభారతి:** సంక్రాంతి పండుగ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ హైదరాబాద్ మినహాయించి 69 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి సామూహిక గృహప్రవేశాలు చేయిస్తామని ప్రకటించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందించి ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గృహప్రవేశాలు చేయించారో శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల తొంభై ఒక వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిని నిర్మించి ఇండ్లు లేని నిరుపేదలకు అందిస్తామని గత తొమ్మిది ఏళ్ళుగా చేస్తున్న శపథాలు ఇస్తున్న హామీలు మాటలు కోటలు దాటిన చేతలు గడప దాటలేదన్నారు. సొంత జాగా ఉంటే 5 లక్షలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండ గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు ఇస్తామనడం అందులో జాగా మహిళల పేరు మీద ఉండాలనడం విడ్డురంగా ఉందన్నారు. కుటుంబంలో జాగా ఎవరి పేరు మీద ఉన్న గృహలక్ష్మి పథకం వర్తించేలా నిబంధనలను సవరణ చేయాలని శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## అక్రమంగా ఇసుకను తరలించవద్దు

**మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేలు**

**అడ్డగూడూరు విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గం ధర్మారం గ్రామంలోని బిక్కేర్ వాగులో ఇసుక తరలించవద్దని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు అన్నారు. ఈ సందర్భంగా అడ్డగోడూరు మండలం ధర్మారం గ్రామంలోని బిక్కేరు వాగులోని ఇసుక అక్రమ తరలింపును ఆపివేయాలని శుక్రవారం గ్రామ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మందుల సామేలు మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలించడంతో రైతులు వేసుకునే పంటలకు మీరు అందంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవకాశం లేదన్నారు ఇసుక తరలింపును వెంటనే ఆపాలని లేని ఎడల పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు రైతులకు అండగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని మందుల సామేలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ ఇసుక తరలింపు పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేని ఎడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ లో సీట్ల కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన గుడిపూడి



**మణుగూరు విశాలభారతి:** సింగరేణి కార్మికుల పిల్లలకు ఎం బీ బీ ఎస్ సీట్ల లో రామగుండం లో ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీ లో 5% శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల పి. వి. కాలనీ ఎం పి టి సి, ఎం పి టి సి ల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అదేవిదంగా రామగుండం మెడికల్ కాలేజీ పేరును సింగరేణి మెడికల్ కాలేజీ గా పేరు మార్చడం, ఈ మెడికల్ కాలేజీ ఆసుపత్రి లోని 50 పడకలను సింగరేణి ఉద్యోగులకు కేటాయించినందుకు కూడ ముఖ్యమంత్రి కల్వకుంట్ల. చంద్ర శేఖర్ రావు కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి గుడిపూడి కోటేశ్వరరావు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నద ని కొనియాడారు.

## నీళ్ల బిందెలతో జలాభిషేకం



**అనంతగిరి విశాలభారతి:** వర్షాలు కురవాలని గ్రామస్తులు గ్రామ దేవతలకు నీళ్ల బిందెలతో అభిషేకం చేసిన సంఘటన మండల పరిధిలోని పాలవరం గ్రామంలో చోటుచేసుకుంది .గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది నెలలుగా వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతుండడంతో నాట్లు వేయడానికి వీలు లేక రైతులకు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు శుక్రవారం గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు నీళ్ల బిందెలతో అభిషేకం చేసి వర్షాలు కురిసి రైతులను ఆదుకునే విధంగా వరుణదేవుడు కనుకరించాలని పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో గ్రామంలోని మహిళలు నీళ్లబిందలతో అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామస్తులు తెలిపారు. దేశానికి రైతే వెన్నెముకగా ఉంటున్న తరుణంలో వర్షాలు లేక వారు ఇబ్బంది పడుతున్నారని ఈమెరకే ప్రతి ఒక్కరు పూజలు నిర్వహించి రైతులు బాగుపడే విధంగా వర్షాలకు కొరవడానికి పూజలు నిర్వహించి దేశాభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. గత కొద్ది సంవత్సరాల క్రితం చవిచూసిన కరువును తిరిగి పునవృతం కాకుండా చేసేందుకే భగవంతుని ప్రార్థించాలని దేశాభివృద్ధి రైతుల తోటి నాంది పలకాలని వారు కోరారు.



## కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

**తుర్కయంజాల్ విశాలభారతి:** కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని, వారి సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మేతరి శంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్లే పార్టీ నిలబడుతుందని, వారి అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందన్నారు. కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అందిస్తున్న పార్టీ టీఆర్ఎస్ అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు మరింత కష్టపడి మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, గుండా ధన్ రాజ్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు జొన్నాడ సుదర్శన్ రెడ్డి, కొంతం యాదిరెడ్డి, కొల్లూరు నిరంజన్ రెడ్డి, జగన్ రెడ్డి, గౌని వినోద్ పాల్గొన్నారు.




## మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- మండలంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు అభివృద్ధిపై చర్చ
- అధికారులు సమస్యలను పరిష్కరించాలి

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎంపీపీ కోలను సునీత వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని కోరారు. కొన్ని గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని కోరారు. విద్యుత్ సమస్యలు కొన్ని చోట్ల స్తంభాలు మార్చుట గురించి విద్యుత్ శాఖ ఏఈ ని నిలదీశారు. 15 రోజుల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు సుంకేనపల్లి ఎంపీపీ మర్రి వెంకటేశం కి సంతాప సూచకంగా మౌనం పాటించి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుందరి ధనమ్మ యాదగిరి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రామిరెడ్డి, ఎంపీ ఓ పద్మ, ఏపీఎం పద్మ, ఏపీఓ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ రాగ్యా నాయక్, పంచాయతీరాజ్ ఏఈ శంకర్ బాబు, సూపరిండెంట్ రజిత సర్పంచులు ఎంపిటిసిలు కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాజేడులో దారుణం

- అన్నను బరిసెతో పొడిచి చంపిన తమ్ముడు
- పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన నిందితుడు



**వాజేడు విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో మానవత్వం మరిచి అన్నను జంతువులను వేటాడే భరిషతో తమ్ముడు పొడిచి చంపాడు వారి తండ్రి మొడెం రామయ్య తెలిపిన వివరాల ప్రకారం మొడెం చంటి(38) మొడెం శివాజీ ఇద్దరు కొడుకులకు ఎకరం భూమి చెరో అరెకరం భూమి తీసుకోమని చెప్పగా లేదు ఎకరం భూమి నాకే కావాలి దానిని నేను అమ్ముకుంటా అని రామయ్య పెద్ద కొడుకు అయినా మొడెం చంటి రాత్రి 10 గంటల సమయంలో తండ్రి రామయ్య తమ్ముడు శివాజీ లతో మద్యం మత్తులో గొడవకు దిగాడు దీనితో భయపడిన రామయ్య పక్కవారి ఇంటికి పారిపోగా ఇద్దరు అన్నదమ్ములు గొడవ పడినారు ఆ గొడవ పడుతున్న సందర్భంలో తమ్ముడు శివాజీ అన్న చంటి పై బరిసెతో దాడి చేసి పొట్టలో పొడవడంతో పేగులు బయటికి వచ్చి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు మృతి చెందిన చంటి తల్లిదండ్రులతో తమ్ముడితో తరచుగా గొడవపడేవాడని బంధువులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కలరు మృతుడు చంటి చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మురుదొండ గ్రామంలోని అమ్మాయిని పెళ్లి చేసుకొని అక్కడే 15 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నాడు.

**మృతుడికి ఓ నేర చరిత్ర కలదు**

చతిస్గడ్ రాష్ట్రంలో జీవనం సాగిస్తున్న మొడెం చంటి గత నాలుగు సంవత్సరాల క్రితం ఆ ప్రాంతంలోని ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు బేలు పై విడుదలైన చంటి సొంత గ్రామమైన వాజేడు మండలం ఇప్పగూడానికి వచ్చి కొద్ది నెలలు తలదాచుకున్నాడు. మరల భార్యాభర్తకు వెళ్లి జీవనం సాగిస్తూనే ఆమెపై గత నాలుగు నెలల క్రితం కత్తితో దాడి చేసి తన చిన్న కొడుకుతో పారిపోయి వచ్చి ఇప్పగూడెం లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే రాత్రి 10 గంటల సమయంలో మద్యం సేవించి వచ్చి తమ్ముడు తండ్రి పై గొడవ పడగా భూమిని అమ్మకూడదు పిల్లలు ఉన్నారు కదా అని ఎంత చెప్పినా వినకుండా గొడవ పడడంతో ఇంతటి దారుణం జరిగిందని తండ్రి రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. హత్యకు పాల్పడిన శివాజీ వాజేడు పోలీసులకు లొంగిపోవడంతో ఎస్సై అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు పోర్చు మొత్తం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు చంటి భార్య సీమ ఫిర్యాదు మేరకు కే నమోదు చేసినట్టు ఎస్సై అశోకు తెలిపారు.

# ఆవిష్కృతమైనా అద్భుత ఘట్టం

- ఎస్సారెస్పీనీ ముద్దాడిన కాళేశ్వరం జలాలు
- సీఎం కేసీఆర్ సంకల్పంతో నెరవేరిన రైతుల కల
- అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మొనగాడు సిఎం కేసిఆర్



**బాల్కొండ-విశాలభారతి:**

బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ పంపు హౌజ్ నుండి ఎస్సారెస్పీ జలాశయంలోకి వరద కాలువ ద్వారా ఎదురెక్కి వచ్చిన కాళేశ్వరం జలాలను రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మెన్ బాజీరెడ్డి గోవర్ధన్ లతో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కలిసి విడుదల చేసి కాళేశ్వరం జలాలను ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి నది ఎగువ భాగాన 500 మీటర్ల ఎత్తులో ఉన్నందున తెలంగాణకు నీళ్లు వస్తాయా అనే అనుమానాలు ఉండేవని అన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద 56 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు ఇచ్చిన ఘనతను ఆచరణాత్మకంగా చేసి చూపించారని కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణ నుంచి 1600 టిఎంసిల గోదావరి జలాలు వృదగా సముద్రంలోకి వెళ్తుండేవని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రాంతం ఎడారి అయి, ఇక్కడి రైతాంగం వలస వెళ్ళే పరిస్థితి ఏర్పడిందన్నారు. గోదావరి నిండితేనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండేదన్నారు. ఈ పరిస్థితిని దూరం చేసేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణహిత నది మీద మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మింపజేశారని అన్నారు. నేడు కాళేశ్వరం ఎస్సారెస్పీ ఆయకట్టుకు కూడా భరోసాగా మారిందని అన్నారు. రైతాంగ ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్రంలో 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా పథకాలను అమలు చేస్తుండడంతో రైతులు ఎంతో సంతోషంగా పంటలు పండిస్తున్నారని అన్నారు. ఇదివరకు 60ఏళ్లు పరిపాలించిన వారి కంటే, స్వరాష్ట్రంలో 9 ఏళ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...**

ఈరోజు రైతులకు సువర్ణ దినం అని అన్నారు. 300 కిలో మీటర్లు నీరు ఎదురెక్కటం చాలా అద్భుతమని తెలిపారు. పై భాగంలో ఉన్న ఎస్సారెస్పీకి గోదావరి జలాలు రప్పించిన మొనగాడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అసాధ్యం అనుకున్న దాన్ని సాధ్యం చేసి చూపించిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. 2001లో జలసాధన సభలో సిఎం కేసీఆర్ గోదావరి జలాలను రైతులకు అందిస్తాం అన్నపుడు నాకు కూడా ఆశ్చర్యం వేసిందని అని అన్నారు. కానీ సిఎం కేసీఆర్ కృషి, విజన్ వల్ల ఇది సాధ్యం అయిందని తెలిపారు. ప్రాణహితలో గోదావరి కలిసే ప్రాంతం నుండి ఎస్సారెస్పీ వరకు 8 పంపు హౌజ్ లు నిర్మించి నీటిని తరలించాం అని అన్నారు. ఇది ముఖ్యమంత్రి కేసిఆర్ అద్భుతమైన సృష్టి అని చెప్పారు. రైతులు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా, ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకంతో రివర్స్ పంపింగ్ ద్వారా తెచ్చిన కాళేశ్వరం జలాలు పంటలకు అందిస్తామని వెల్లడించారు. రైతుల్లో మొఖాల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి కేసిఆర్ కి ఎస్సారెస్పీ ఆయకట్టు, నిజామాబాద్ జిల్లా రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. రోజుకు 0.5 టిఎంసి చొప్పున నీటిని 60 రోజుల పాటు 30 టిఎంసిలు ఎస్సారెస్పీలో నింపుకోవాలి అని కేసిఆర్ నిర్ణయించి, నీటి కేటాయింపులుపై లెక్కలు వేస్తున్న సందర్భంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు 5టిఎంసిలు అడిగారు. ఆ ఏర్పాట్లు చూడాలని సిఎం కేసీఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. లక్ష్మిపుత్రుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అంటే కేసిఆర్ కి అంత ఇష్టమని అన్నారు. ఆయన అక్కడ లేకున్నా ఆయన చెప్పిన విషయం ముఖ్యమంత్రికి ఆ సమస్య గుర్తుందనీ, ఎవరిని సిఎం కేసిఆర్ మర్చిపోరని, ఆయనకు అన్ని తెల్సు అని మంత్రి వేముల గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, రేఖా నాయక్, విఠల్ రెడ్డి, జెడ్పీ ఛైర్మెన్ విఠల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, మహిళా సాధికారత అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలిత, మాజి ఎమ్మెల్సీలు వి.జి గౌడ్, రాజేశ్వర్ రావు, నాయకులు డా.మధుశేఖర్, కోటపాటి నర్సింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.







## పడకేసిన పారిశుధ్యం

**పర్యవేక్షణలో విఫలం**
**సమస్యలు పరిష్కారానికి స్థానికుల డిమాండ్**



**మేడిపల్లివిశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఫిష్ బిల్డింగ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో కుక్కలు, పందులు, చెత్త చేదరంతో మురికి వాడలను తలిపిస్తున్నాయి. కార్పొరేటర్ ఇంటి పరిసరప్రాంతాలే ఇలా దర్శనమివ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. 5వ డివిజన్ పరిధిలో శానిటేషన్ విభాగం అధికారుల వైఫల్యానికి ఇది ఒక ఉదాహరణ...ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్ స్పందించి సమస్యను పరిష్కరిస్తారని కాలనీ వసూలు ఆశిస్తున్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 3వ కల్యాణ మహోత్సవంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి దొంతిరి హరిశంకర్ రెడ్డి యంపల్ల అనంతరెడ్డిలు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నా భూ కబ్జాలు నిరూపించే దమ్ము ఉందా

- మంత్రి మల్లారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ సవాల్
- అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలి కానీ రాజకీయాల చేయొద్దు



**మేడిపల్లి-విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజా సమస్యలపై నేను పోరాడుతుంటే మంత్రి మల్లారెడ్డి వాటిని ఎదుర్కొనే దమ్ము లేక పోలీసులను రెచ్చగొట్టి భూ కబ్జా వంటి చర్యలను చేపించడం మంచిది కాదని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ గారు అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెం. 85లో గల 3.21 ఎకరాల భూమిపై గత మూడు రోజులుగా మంత్రి మల్లారెడ్డి ఆదేశాలతో పోలీసులు చేపట్టిన నిరంకుశ చర్యలను గురువారం హైకోర్టును ఆశ్రయించగా భూ వివాదంలో పోలీసుల తీరుపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. ఈ సందర్భంగా శుక్రవారం భూ యజమాని తోటకూర లక్ష్మి గారికీ భూమిని విక్రయించిన పన్నాల రామ్ రెడ్డి వారసులైన జనార్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ గారు మాట్లాడారు.

**నా భూమి కబ్జా అని నిరూపించకపోతే నువ్వేమి వదులుకుంటావు మంత్రి మల్లారెడ్డి...?**

పన్నాల రామ్ రెడ్డి వారసుల నుంచి నేను కొన్న భూమి కబ్జా అని అంటున్న మంత్రి ఈ విషయాన్ని నిరూపించకపోతే ఏమి వదులుకుంటావని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ గారు మంత్రి మల్లారెడ్డి కి సవాల్ విసిరారు. నా భూమి కబ్జా అని నిరూపిస్తే నా మూడున్నర ఎకరాలతో పాటు అదనంగా మరో మూడున్నర ఎకరాలు ప్రజలకు పంచి ఇస్తానని లేకపోతే మంత్రి మల్లారెడ్డి ఏమి చేస్తాడో ప్రజలకు చెప్పాలి. ఒకవేళ భూమి కనుక చాపలాగా చుట్టుకు వెళ్లదైతే మంత్రి మల్లారెడ్డికి ఈ జిల్లాలోని భూములు కూడా సరిపోవని ఎద్దేవా చేశారు.

**అధికారులు వారి పరిధిని దాటి ప్రవర్తిస్తే పరిణామాలు ఇలాగే ఉంటాయి...?**

మంత్రి మల్లారెడ్డి ఆదేశించాడు కదా అని పోలీసు అధికారులు వారికి సంబంధంలేని రెవెన్యూ విషయాల్లో తలదూర్చవద్దని, అధికారులకు విచారణ చేసే హక్కు మాత్రమే ఉంటుందని రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. తన భూమిలో చెట్ల పొదలు ఉంటే తొలగిస్తున్న జెసిబిలను, జెసిబి డ్రైవర్లను పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం ఏమిటని, రెక్కడితే గానీ డొక్కాడని జెసిబి డ్రైవర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి గంటల తరబడి వారిని మానసికంగా క్షోభకు గురి చేస్తే మీకు ఏమి వస్తుందన్నారు. అసలు ఏదైనా వాహనాన్ని సీజ్ చేస్తే ఎన్ని గంటలలో విడుదల చేస్తారో పోలీసు ఉన్నతాధికారులే స్పష్టం చేయాలని కోరారు.

ఈ భూమి నాదేనని గతంలోనే రెండు మార్లు రెవెన్యూ అధికారులు, ఒకసారి పోలీసు అధికారులే ధ్రువీకరించిన నేడు మాత్రం అవేవీ మాకు సంబంధం లేనట్లు గత మూడు రోజులుగా పోలీసులు ప్రవర్తించిన తీరు హేయమైనదన్నారు. కొంతమంది గుండాలు తన ప్రహరీ గోడను కూల్చి వేస్తున్న పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమని, ఇదేమిటని ప్రశ్నించిన తన మనుషులపై దాడులకు పాల్పడి కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసలు హైకోర్టు నిర్ణయాన్ని కాదని మంత్రి ఆదేశాలు ఇవ్వడం మీరు పాటించడం ఏమిటన్నారు. తోటకూర వజ్రెష్ యాదవ్ అనే నేను గత 25 సంవత్సరాలుగా ఏ ఒక్క అధికారిపై ఫిర్యాదు చేసిన సందర్భం లేదని, కానీ గత మూడు రోజులుగా పోలీస్ అధికారులు తనను, తన కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అందుకే హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. ఇకనైనా పోలీసులు తమ అధికారాలను దుర్వినియోగం చేసుకోకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు.

**ఈ భూమిని నాడు మేమే అమ్మాము**

ఈ భూమిని 2008వ సంవత్సరంలో తోటకూర లక్ష్మి తండ్రి అయిన గంగాదేవి బుచ్చయ్యకు మేమే అమ్మి రిజిస్ట్రేషన్ చేశాం. ఇది కబ్జా భూమి కాదని ఎవరో చేసిన తప్పుకు మా భూమిని కొన్న వీరిని కబ్జాదారులు అనడం సరికాదు.

: పన్నాల జనార్ధన్ రెడ్డి,
పన్నాల రామ్ రెడ్డి వారసులు

# భారీ అంచనాలతో జవాన్



బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్'. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం సెప్టెంబర్ 7న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అలాగే 'జవాన్' ట్రైలర్‌ను 'మిషన్ ఇంపాజిబుల్' సినిమా థియేటర్స్‌లో ప్రదర్శించబోతున్న సంగతి తెలిసిందే. ఇది వరకే మ్యూజిక్ రైట్స్ విషయంలో సెన్సేషన్ క్రియేట్ చేసిన జవాన్.. తాజాగా మరో రికార్డ్ క్రియేట్ చేసింది. ట్రైలర్ ఇంకా రిలీజ్ కాకముందే ఈ సినిమా థియేట్రికల్ హక్కులు రూ.250 కోట్లకు అమ్ముడు కావటం విశేషం. యాక్షన్ ఎలిమెంట్స్, నటీనటుల అద్భుతమైన ప్రదర్శనతో కూడిన జవాన్ ట్రైలర్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.సాధారణంగానే షారూక్ ఖాన్ సినిమాలకు సంబంధించిన హక్కులన్నీ ఫ్యాన్సీ రేట్లకే అమ్ముడవుతుంటాయి. అయితే తాజాగా ఆయన గత సినిమాల రికార్డులను ఆయన తాజా చిత్రాలు దాటేస్తున్నాయి. ఆయన గత చిత్రం పఠాన్ బాక్సాఫీస్ రికార్డులను కొల్లగొట్టింది. ఇప్పుడు జవాన్‌పై భారీ క్రేజ్ క్రియేట్ అయ్యింది. దీంతో ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం అందరూ పోటీ పడుతున్నారు. ఇక నాన్ థియేట్రికల్ హక్కులు హాట్ కేకులా అమ్ముడవటం చూస్తుంటే షారూక్ ఖాన్‌కి ఉన్న క్రేజ్ ఎంటనేది స్పష్టమైంది.

# 'నాయకుడు' ట్రైలర్ రిలీజ్



తమిళంలో తాజాగా సంచలనం సృష్టించిన మామన్నన్ తెలుగులో నాయకుడు గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉదయనిధి స్టాలిన్, వడివేలు, ఫహద్ ఫాసిల్,కీర్తి సురేష్ ప్రధాన పాత్రలు పోషించినఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కి మరిసెల్వరాజ్ దర్శకత్వం వహించారు. మామన్నన్ చిత్రం బ్లాక్ బస్టర్ గా నిలిచి తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి 'నాయకుడు' ట్రైలర్ ని లాంచ్ చేశారు. "నేను పాడుతున్న పాట ఒకే పాట అయ్యిండాలి. ఆ పాట నేను జీవితాంతం పాడుతూ వుండాలి. నా పొట్ట నుంచి పేగులు తీసి దానితో వీణ చేసి దాన్ని వీధి వీధిన మీటుతున్నాను. నిజాన్ని వినే చెవుల్ని నేను వెదుకుతున్నాను" అనే ఇంటెన్స్ వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం హార్ట్ హిటింగ్ గా సాగింది. వడివేలు, ఉదయనిధి స్టాలిన్ కొండపై నిలబడి నగరాన్ని చూస్తుండగా, తుపాకీ పేల్చి ఫహద్ ఫాసిల్ పాత్ర పరిచయం అవుతుంది. వడివేలు, ఉదయనిధి ఒకవైపు, ఫహద్ మరోవైపు.. వీరి మధ్య పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ చిత్రం ఉండబోతుందని ట్రైలర్ ఎస్టాబ్లిష్ చేసింది.

# ఆగస్టు 25న వస్తున్న 'బెదురులంక'

కార్తికేయ గుమ్మకొండ కథానాయకుడిగా నటించిన తాజా సినిమా 'బెదురులంక 2012'. ఆయన సరసన 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి కథానాయికగా నటించారు. ఈ చిత్రాన్ని లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 3గా రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి సి. యువరాజ్ చిత్ర సమర్పకులు. 'బెదురులంక 2012' చిత్రాన్ని ఆగస్టు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ఈ రోజు వెల్లడించారు. చిత్రనిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ "అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్టైనర్ ఇది. కొత్త కంటెంట్, బ్యూటిఫుల్ విజువల్స్, మంచి పాటలతో మేం 'బెదురులంక 2012' తీశాం.గోదావరి బేస్డ్ రూరల్ డ్రామా అంటే 'బెదురులంక 2012' ఒక బెంచ్ మార్క్ సెట్ చేస్తుంది" అన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ "ఇప్పటికే విడుదలైన టీజర్, పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఆగస్టు 25న 'బెదురులంక 2012' ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపిస్తాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. పాటల్లోనూ, సన్నివేశాల్లోనూ కార్తికేయ, నేహా జోడీ మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంటుంది" అని అన్నారు.



# శాన్ డియాగో కామిక్‌కాన్ 'ప్రాజెక్ట్ K'




వైజయంతీ మూవీస్ పాత్‌బ్రేకింగ్ ప్రాజెక్ట్ 'ప్రాజెక్ట్ K' శాన్ డియాగో కామిక్‌కాన్ (SDCC) 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది. ఈ యునిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాప్ కల్చర్ ఈవెంట్ సెలబ్రేట్ చేసుకోనుంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ప్రభాస్ పాత్రను క్యారికేచర్‌గా చూపించారు. పోస్టర్ లో ప్రత్యేక శక్తులతో సూపర్ హీరోగా చాలా స్ట్రాంగ్ గా కనిపిస్తున్నారు . వైజయంతీ మూవీస్ ఆకట్టుకునే సంభాషణలు, మరపురాని పెర్ఫార్మెన్స్ నిర్వహిస్తుంది. ఇండియన్ కల్చర్, సైన్స్ ఫిక్షన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్ అందిస్తుంది. ప్రత్యేక అతిథులు ఉలగనాయగన్ కమల్ హాసన్, సూపర్ స్టార్లు ప్రభాస్ , దీపికా పదుకొణె, జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు నాగ్ అశ్విన్‌తో కూడిన ఎక్సయిటింగ్ ప్యానెల్‌తో SDCC వేడుక జూలై 20వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ K క్రియేటర్స్ చిత్రం టైటిల్, ట్రైలర్, విడుదల తేదీని లాంచ్ చేస్తారు, కామిక్‌కాన్ వేదికగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందజేస్తారు. ఈ ప్రత్యేక కార్యక్రమం గురించి దర్శకుడు నాగ్ అశ్విన్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇండియా చాలా గొప్ప కథలు, సూపర్ హీరోలకు నిలయం. మా చిత్రం దీనిని ప్రపంచానికి తెలియజేయడానికి, పంచుకోవడానికి చేసిన ప్రయత్నమని భావిస్తున్నాము. కామిక్ కాన్ మా కథను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేయడానికి సరైన వేదికను అందిస్తుంది'' ఆన్నారు. నిర్మాత అశ్వనీ దత్ తన ఆనందం వ్యక్తం చేస్తూ, "భారతీయ చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటిగా, ఈ అసాధారణ ప్రయాణాన్ని ప్రారంభించడం మాకు చాలా గర్వంగా ఉంది. మన దేశంలోని అతి పెద్ద సూపర్‌స్టార్‌లతో చేతులు కలుపుతూ, భారతీయ సినిమా సరిహద్దులను అధిగమించి మేము కొత్తగా అడుగు వేస్తున్నాం. కామిక్ కాన్ మాకు వరల్డ్ స్టేజ్."అన్నారు.

# ఆగస్ట్ 18న రానున్న 'ఆదికేశవ'

ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ విభిన్నమైన, ఆసక్తికరమైన చిత్రాలను అందిస్తున్నాయి. ఈ రెండు నిర్మాణ సంస్థలు వరుస ఘన విజయాలను అందించడంలో నిమగ్నమై ఉన్నాయి. ఇప్పుడు వారు 'ఆదికేశవ'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ కోసం మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, రీసెంట్ సెన్సేషన్ శ్రీలీల తొలిసారి జతకట్టారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు యాక్షన్ సినిమా ప్రేమికులను అలరించేలా ఆయన చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆదికేశవ యాక్షన్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా ఇటీవల విడుదలైన కూల్ టీజర్ కూడా యువతను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా కోసం సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రేక్షకుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ఆదికేశవ సినిమాని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 18న విడుదల చేస్తున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.





# వర్షంలో కృతి అలా.. అలా..

కృతి సనన్ తెలుగు ప్రేక్షకుల కు పరిచయమే. మహేష్ వన్ నేనొక్కడినే సినిమా తో ఇక్కడి వారికి పరిచయం అయ్యింది. ఆ మూవీ లో కృతి అందాల కు అందరూ ఫిదా అయ్యారు. కానీ ఆ సినిమా అనుకున్నంత పెద్ద క్లిక్ కాకపోవడంతో ఆమె తెలుగు తెరకు దూరయమ్యారు. బాలీవుడ్ లో మాత్రం వరస సినిమాలు చేసుకుంటూ స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. అయితే చాలా కాలం తర్వాత కృతి సనన్ ఇటీవల ఆదిపురుష్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ పై విమర్శలు వచ్చినా కృతి నటన కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. సీతగా కృతి నటన కు అందరూ మంత్రముగ్ధులైపోయారు. ఈ అందాల భామ సోషల్ మీడియా లోనూ చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోల ను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. వర్షా కాలం మొదలవ్వడంతో ఆ వర్షంలో గొడుగు తో క్యూట్ ఫోజులు ఇచ్చింది. పింక్ కలర్ మినీ జంప్ సూట్ ధరించింది. తన థైస్ కనిపించేలా షో చేస్తూ అందంగా నవ్వుతూ కనిపించింది. ఈ ఫోటోలు ఇప్పడు అందరి నీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ఆదిపురుష్ మూవీ పై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. కానీ ఆ మూవీ ఊహించినంత క్లిక్ కాకపోవడంతో ఆమె ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఈ మూవీ రిజల్ట్ ఎఫెక్ట్ కృతి తన రెమ్యూనరేషన్ కూడా తగ్గించేకుందనే టాక్ నడస్తోంది. ఇదిలా ఉండగా కృతి సనన్ తన సోదరి నూపూర్ సనన్ తో కలిసి తన సొంత ప్రొడక్షన్ హౌస్ ను ప్రారంభించింది. ప్రొడక్షన్ హౌస్ కి బ్లూ బటర్ఫ్లై హౌస్ అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా లో ఆమె స్వయంగా వెల్లడించారు. దానికి క్యాప్షన్ గా "గేర్ మార్చడానికి సమయం వచ్చింది!" అని పెట్టడం విశేషం. ఇక కృతి సోదరి నుపూర్ సైతం టాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడాని కి రెడీ అయ్యింది. టైగర్ నాగేశ్వరరావు చిత్రం లో రవితేజ తో రొమాన్స్ చేస్తూ నూపూర్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.